చందా వివరములు
ఆంధ్ర దినపత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రు.	అ.	పై.
సంవత్సరచందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు నెలల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

300607

For IV, V & VI Forms (Madras & Andhra)
THE LIFCO GUIDE TO
Applied English Grammar & Composition
with many Examples & Exercises
224 Pages : Rs. 2-0; By Post Rs. 2-13.
THE LITTLE FLOWER CO., MADRAS-17 OF M. DAMODARAM & CO., APPAH BLDGS., MADRAS-1 OF HIGGINBOTHAMS LTD., MADRAS-2 OF THEIR RY. STALLS OF H. O. & BRANCHES OF VENKATRAMA & CO.

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 254 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 17-12-1956 Reg. No.M. 1118 4 పేజీలు 1 అణా

సహకారబ్యాంకులధనాన్ని దావాలకుఎన్నికలకు వెచ్చించవద్దు

సద్వినియోగంచేయాలని రైతులకు త్రివేదీ సలహా

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, డిసెంబరు 15 : "సహకార బ్యాంకులలో తీసుకునే డబ్బును వ్యవసాయాభివృద్ధికే వినియోగించండి. అంతేగాని ఎన్నికలకూ, విందులకూ, వాజ్యాలకూ వ్యర్థం చేయకండి. వ్యవసాయాభివృద్ధి పనులకు బీదరైతులకు ఆర్థిక సహాయంచేయడమే గ్రామీణ సహకార బ్యాంకుల ఉద్దేశం. వాయిదాల ప్రకారం అప్పును సకాలంలో సక్రమంగా చెల్లించి బ్యాంకు సక్రమ నిర్వహణకు సహకరించండి" అని రామచంద్రపురం తాలూకా చెల్లూరులో గ్రామీణ సహకార బ్యాంకుకు ప్రారంభోత్సవం చేస్తూ గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేదీ అన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ వి. కృష్ణస్వామి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎల్. కె విక్టర్, సైనిక కార్యదర్శి యశోధన్ సింగ్ వెంటరా గవర్నరు కాకినాడ నుంచి చేటి ఉదయం వేళంగి, రామచంద్రపురం గ్రామాలను దాటి చెల్లూరుకు వెళ్ళారు.

గవర్నరు చెల్లూరు గ్రామీణ సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీముత్యాల సుబ్బయ్య, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ముత్యాల శ్రీహరిరావు, శ్రీ చెల్లూరి రాజు స్వాగతం చెప్పారు.

అక్కడి బాలబాలికల క్రీడా శిక్షణానికి గవర్నరు ప్రారంభోత్సవం చేశారు.

సభలో గవర్నరుకు పంచాయతీ తరఫున శ్రీ చెల్లూరిరాజు వినతి పత్రాన్ని సమర్పించారు. చెల్లూరు జనాభా 5861. గ్రామాన్ని సమాజ వికాస కేంద్రంగా పాంతంలో మూడుసంవత్సరాలకిందట చేర్చారు. అప్పటినుంచీ అక్కడ చాలా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగినవి. ఇందులో సగం గ్రామస్తులు విరాళంగా ఇచ్చారు. పంచాయతీ నిర్మించారు. సహకారసంఘ ధాన్యపు గిడ్డంగిని కట్టించారు. పడకపోతే పద్ధతి లో గొట్టపు బావుల నిర్మించి వాటికింద వ్యవసాయం చేస్తున్నారు. జరిగిన ఇతర పనులనుకూడా వినతి పత్రంలో వివరించి త్వరలో ఒక గ్రామ వైద్యాలయాన్ని నెలకొల్పాలని ఆశిస్తున్నామన్నారు.

గ్రామీణ సహకార బ్యాంకు తరఫున సమర్పించినవి వేదికలో, "మనూరు 400 మంది ఇందులో సభ్యులుగా చేరారు. 45000/-ల వాటా పెట్టుబడి సమకూర్చారనీ ఈ గ్రామంలోనూ చుట్టుప్రక్కలా గల పెద్దలు తమ రొక్కాన్ని ఈ బ్యాంకు ప్రారంభోత్సవ సమయములో యీవాడు రు. 32735/-లు అని వివరించారు.

రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ విక్కిన వెంకటరత్నం, శ్రీ ఉండవల్లి సత్యనారాయణమూర్తి, శ్రీ మాదిరెడ్డి సీతారామయ్య నాయుడు మొదలైన అధికారులూ జిల్లా విద్యాశాఖాధికారి (ప్రాతిపదిక విద్య), జిల్లా పశువైద్యాధికారి, సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రారు, జిల్లా విద్యుచ్ఛక్తి శాఖ యింజనీరు శ్రీ కృష్ణమూర్తి, రాజమండ్రి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కోటయ్య చౌదరీ తదితర ఉద్యోగులూ యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామంలోని ప్రాథమికవిద్యాలయం నూతన భవనానికి గవర్నరు శ్రీ త్రివేదీ శంఖుస్థాపన జరిపారు. గవర్నరు శ్రీ త్రివేదీ ఇట్లు చెప్పారు:

"నేనీ గ్రామానికి రావటం ఇదే ప్రథమం. మరొకసారి నేను రాలేకపోవచ్చు! మూడు సంవత్సరాల కిందట ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన వెంటనే నేను తొలిసారిగా తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించాను. అప్పట్లో చాలచోట్ల పంచాయితీల నిర్వహణగురించి చాల చెడ్డగా విన్నాను. ఇప్పుడంతకంటె పరిస్థితులు బాగుపడినవనుకుంటాను. ఇక్కడికి వస్తూ వేళంగి, రామచంద్రపురం పంచాయితీలను చూచాను! వాటి పరిస్థితి చాల ఆశాజనకరంగా వున్నది. మీ పంచాయితీ నిర్వహణ శక్తిగా ఉన్నట్లు కన్పిస్తున్నది. అందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. వేళంగి, రామచంద్రపురం పంచాయితీలవారు మీవద్ద గుణపాఠం నేర్చుకొనైనా, ముందు ముందు పురోగమించాలని కోరుకున్నాను. ఆ గ్రామస్థులెవరెవరా యిక్కడుంటే సరే! లేకపోతే నేను ఇట్లు అన్నానని మీరే వారికి చెప్పండి!"

"పంచాయితీలలో సహకారం, పరస్పరాయం, పరస్పర విశ్వాసం, గ్రామాభివృద్ధి సాధించాలంటే దీక్ష, పాలాభిషేకం అవసరం. అందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. మీ గ్రామంలో సహకార సంఘాలూ, వ్యవసాయ అవసరాలూ, ప్రాథమిక విద్యలలో పురోగమనం సంపాదించారు. కాని, అది చాలదు. పెరుగుతూవున్న మన జనాభాకు రెండవ పంచవర్ష ప్రణాళికలో సూచించిన పరిశ్రమల అభివృద్ధితోబాటు, ఆహారధాన్యాలను ఎక్కువగా పండించడం చాలా అవసరం! ఆహార ఉత్పత్తి అభివృద్ధిలేకపోతే మిగతా అభివృద్ధుల ప్రయోజనం శూన్యమవుతుంది! వ్యవసాయ ఉత్పత్తి అభివృద్ధిలోనే ఆర్థికాభివృద్ధి, జీవనప్రమాణం అభివృద్ధి ఇమిడివుంటాయి!"

"అందుచేత ఇతోధిక శ్రద్ధతో పలురకం విత్తనాల వినియోగించి, జపాను పద్ధతి వ్యవసాయం ప్రయత్నించి, రసాయనిక ఎరువులతోబాటు స్థానికంగా చాలతక్కువ ఖర్చుతో తయారయ్యే ఎరువులను ఇంకా ఎక్కువ చేసుకుని వాటిని వాడుతూ, ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచి, స్వీయాభివృద్ధికి, దేశపోషణకూ తోడ్పడండి."

గ్రామీణ సహకార బ్యాంకు ప్రారంభోత్సవం నాటికే రు 45 వేలు వాటాధనమూ రు 32 వేలు డిపాజిటూ సంపాదించగలడం ఈ గ్రామ భవిష్యత్తుకు చాలకుధ సూచకం. బ్యాంకు సమర్థవంతంగా నిర్వహించేవారూ, వాటాదార్లూ ఐకమత్యతతో మెలగి తమదోక ఆదర్శ గ్రామంగా—తమబ్యాంకు ఆదర్శ బ్యాంకుగా నిర్వహించాలని హెచ్చరించారు. ఈ బ్యాంకు అభివృద్ధిని గురించి, పనులలో ఎట్లావున్నదీ అయిదారు నెలలు పోయినతర్వాతి గ్రామస్థులలో ఎవరైనా సరే 'తెలుగులో' తమకొక జాబువ్రాసి తెల్పాలని కోరారు. ఆ వ్రాసేటప్పుడు, వేళంగి-రామచంద్రపురం పంచాయతీల పరిస్థితిని గురించి కూడా వ్రాయాలన్నారు.

తర్వాత గ్రామంలోని సహకార ధాన్యపు గిడ్డంగులనూ, పశువైద్యాలయమునూ, పశుసంతతినీ, గృహనిర్మాణ సహకార సంఘమునూ పరిశీలించారు.

శ్రీ నున్న నారాయణస్వామి గవర్నరు ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువదించారు.

శ్రీ చెల్లూరి రాజు వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

భీమవరానికి మంచినీళ్లు

భీమవరం, డిసెంబరు 14 : పేరన్న చెరువు. సోనుగుండం చెరువులలో పూడికతీయించి గట్లను బలపరచి వీలైనంతత్వరలో వాటికి మంచినీరు వచ్చే ఏర్పాట్లు చెయ్యాలని పురపాలకసంఘం అవసర సమావేశంలో తీర్మానించింది. ఈపనులను పురపాలకసంఘమే చేయించాలనికూడా నిర్ణయించారు.

పన్నులవసూలు అధికారాలు	నెహ్రూ ఈడెన్ చర్చలు	శాంతి వత్తిడి	ప్రదేశకాంగ్రెసు కార్యదర్శి
త్వరలో పెంచే సంకల్పం	లండన్ నుంచి వెళ్లేముందు	ఈజిప్ట్ సిరియాల అమెరికా ప్రయోగం	పెద్దురాజు వెంకట్రావు
లోటు ఆర్థిక పద్ధతి సాగుతుంది			
న్యూఢిల్లీ, డిసెంబరు 15 : రెండో ప్రణాళికను అమలు జరపడంలో లోటు ఆర్థిక పద్ధతి సాగదు అని అనుకోవద్దనీ, పెరుగుతున్న ఆర్థిక స్థాయిని నిలవదొక్కుకొని సాగనివ్వడానికి కావలసిన డబ్బు లభ్యం అయ్యేటంత వరకు ఇది తప్పదని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో	లండన్, డిసెంబరు 15 : బ్రిటిష్ ప్రధాని సర్ ఆంతోనీ ఈడన్ ఆహ్వానంపైన భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆయనను కలుసుకొని 45 నిమిషాలసేపు మాట్లాడారు. ఈ సమాలోచనల అనంతరం అధికారికమైన ప్రకటన ఏమీ వెలువడలేదు అయితే వీరు మాయాలు విషయాలను గురించే చర్చించారని మాత్రం తెలుస్తున్నది. జపాన్‌నుంచి లండన్‌కు చేరుకున్న అనంతరం సర్ ఆంతోనీ తన సహచరులతో సమాలోచించి శ్రీ నెహ్రూను కలుసుకొని మాట్లాడాలని	న్యూయార్క్, డిసెం 15: పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడంలో అధిక సహకారం నిమిత్తం ఈజిప్టు, సిరియాలపై అమెరికా వత్తిడి చేస్తోందని సంగతి సందర్భాలు తెలిసినవారు చెప్పుతున్నారు. క్రింటటి గురువారం వాడు విదేశాంగశాఖ కార్యాలయంలో సంప్రదింపుల నిమిత్తం ఈజిప్టు విదేశాంగమంత్రి శ్రీ ఫౌజీని అమెరికా విదేశాంగశాఖ ఉపకార్యదర్శి హెర్బర్ హోవర్ ఆహ్వానించారు. సూయజ్ కాలువను మూసివేసినందువల్ల ఈజిప్టు ఆర్థిక రంగంలో కలిగిన మార్పులు ఈజిప్టు ఇతర దేశాలకు నూనె సరఫరాల ఆవశ్యకత మొదలైన విషయాలపై వీరు చర్చించారని అంటున్నారు. సూయజ్ ప్రాంతంనుంచి బ్రిటిష్, ఫ్రెంచ్ సైన్యాలు వైదొలగడం విషయంలో చిన్నచిన్న తగవులకు దిగకుండా తటస్థ కాలువ మరమ్మతు	పెద్దురాజు వెంకట్రావు హైదరాబాదు, డిసెం 15 : ఆంధ్రప్రాంతంలో త్వరలో జరుగనున్న ప్రజాసభ ఎన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థులను గెలిపించవలసిందిగా ప్రజలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. మంత్రులైనందున ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు పదవికి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, ప్రధాని కార్యదర్శి పదవికి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాజీనామా ఇచ్చారు. శ్రీ పట్టాభి రామారావుకు బదులు ఉపాధ్యక్షుడుగా శ్రీ అల్లూరి బాపిరాజు నియమితులైనారు. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి బదులు ప్రధాన కార్యదర్శిగా శ్రీ పెద్దురాజు వెంకటరావును నియమించారు. శ్రీ పెద్దురాజు వెంకటరావుకు బదులు ప్రదేశ్ కాంగ్రెసు సహాయ కార్యదర్శిగా శ్రీ కుండలి వెంకటకృష్ణారావును నియమించారు. ఈనియామకాలను వివరించుతూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీసత్యనారాయణరాజు ఒక ప్రకటన చేశారు.

(3 వ పేజీ 1 కాలం చూడుడు) (2 వ పేజీ 2 కాలం చూడుడు) (3 పేజీ 2 కాలం చూడుడు)



పనిలో మాంద్యం: పన్నుల్లో వెనుకంజ

'గమనించారా?' అని మంత్రిప్రశ్న

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెం 16 : హైదరాబాదు పురపాలక సంఘం సరిగ్గా పనిచేయడం లేదనీ, మందకొడిగా ఉన్నదనీ, పన్నులను సక్రమంగా వసూలు చేయడంలేదనీ పత్రికలలో వస్తున్న విమర్శలను గ్రహించి పురపాలక సంఘం ఆదాయాన్ని ఎక్కువచేసి, నగరాన్ని బాగుచేయవలసిందిగా స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.

నగరంలో మరికొన్ని ప్రాంతాలను మంత్రి ఇవాళ దూరారు. ఇది మూడవ రోజు తనిఖీ. కిందటిసారి రెండు రోజులు ఇద్దరు మంత్రుల తనిఖీచేసిన సంగతి పాఠకులకు తెలిసినదే. హైదరాబాదు పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ వి. కిషన్‌లాల్, కమిషనరు శ్రీ ఎస్. దుర్గయ్యగారలు వెంటరా మహేశ్‌ఖాన్, జమిస్తాన్‌పూర్, చిక్కడపల్లి, లింగంపల్లి, సుల్తాన్ బజారు, ఇస్లామియా బజారు, చదర్‌ఘాట్ వంటి ప్రాంతాలను ఇవాళ్ళ మంత్రిచూచారు. పేదలుండే ప్రాంతాలను చూడాలన్న కోరికను ఈ తనిఖీలో మంత్రి వెల్లడించారు.

నీటి సౌకర్యం

హైదరాబాదు, సికిందరాబాదు మంచినీటి సౌకర్యం అభివృద్ధి పథకాలు ఏ పరిస్థితిలో ఉన్నయ్యని కమిషనరును మంత్రి అడిగారు. కమిషనరు ఇట్లాచెప్పారు: "మంజీరా నదిపై దేవమాయిపద్దరు 45 లక్షలు పెట్టి ప్రాజెక్టు కట్టితే జంటనగరాలకు పుష్కలంగా మంచినీరు సప్లయి అవుతుంది. అందుకు అవసరమైన పథకాలూ; అందజాలూ సిద్ధంగా ఉన్నవి. ఈ పథకాన్ని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చారు." నీటిసప్లయి ఏర్పాటును పబ్లిక్ హెల్త్ శాఖనుంచి పురపాలక సంఘానికి మార్పించవలసిందిగా మంత్రిని పురపాలకసంఘ అధ్యక్షుడు కోరారు.

హుసేన్ సాగరం దగ్గర తోట

హుస్సేన్ సాగరం చేరువన ఒక పెద్ద ఉద్యానవనాన్నీ, జంతుప్రదర్శనశాలనూ ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని మంత్రి చూచారు. అక్కడ 200 ఎకరాల స్థలాన్ని సేకరించేందుకు రూ 15 లక్షలు అవుతుంది. ఈ సంగతిని ప్రభుత్వం పరిశీలించాలని కమిషనరును కోరారు. ఇదికాక సరూనగరంలో జంతుప్రదర్శనశాల ఒకటి ఏర్పాటు చేసే ప్రతిపాదనకూడా ఉన్నదన్నారు.

ముషీరాబాదు

తరువాత ముషీరాబాదులో కొత్తగా ఏర్పాటుచేసిన వనాన్ని మంత్రి చూచారు. అటు తిరువాత జమిస్తాన్‌పూర్‌లో ఎక్కువజనం ఉండి, ఇప్పుడిప్పుడే బాగుచేస్తున్న ప్రాంతాలను మంత్రి చూచారు. అక్కడ స్థలసేకరణకు రు 29 లక్షలూ, గృహనిర్మాణానికి రు 39 లక్షలూ మంజూరయినవి. పాతఇళ్ళకు బదులు కొత్తవాటిని కడుతున్నారని కమిషనరు చెప్పారు. తరువాత చిక్కడపల్లిలో తక్కువ ఆదాయం వచ్చేవారికోసం కడుతున్న ఇళ్ళను మంత్రి చూచారు.

బాటలు బాగాలేవు

పాదచారుల బాటలు ఏమీ బాగాలేవని మంత్రి అన్నారు. వాటిని బాగుచేసేందుకు ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. పాలకు రు 50 చొప్పునఅయిదు సంవత్సరాలలో బాగుచేయిందదలిచామని పురపాలకసంఘం అధ్యక్షుడు చెప్పారు. ఆమొత్తంతో అంతా బాగుచేయగలరా అని మంత్రి ప్రశ్నించారు.

దోమలగుడా

పురపాలకసంఘ ఉద్యోగులకు పుర

2 వ పేజీ 3వ కాలం చూడుడు

అట్లాంటిక్ కూటంలో వివేధాలు

రష్యా వార్తా సంస్థ ప్రకటన

మాస్కో, డిసం 15: అట్లాంటిక్ కూటమి రాజ్యాలు వివిధ పక్షస్థులైనా పరస్పరం సంప్రతించుకోవాలనీ, సహకారంతో మెలగాలనీ జరిగిన చర్చలో తీవ్రవిభేదాలు తలెత్తాయని రష్యా వార్తా సంస్థ ప్రకటించింది. అన్ని విషయాలలోను తక్కిన పశ్చిమరాజ్యాలతో ముందుగా సంప్రతించాలని అమెరికా భావించడం లేదని శ్రీ డల్లెస్ స్పష్టం చేయడంతో ఈవిభేదాలు తలెత్తాయట. కాని ఈ రాజ్యాలు చేసిన ప్రకటనలో తమ విభేదాలను పూర్తిగా మరుగుపరచి రష్యావల్ల ప్రమాదం ఉందనే వాదాన్ని సమర్థించుకోవాలని ప్రయత్నించారని కూడా ఈ ప్రకటనలో ఉంది.

సైప్రస్ వివాదం

సమితికి నివేదించాలని గ్రీస్ అభిలాష

పారిస్, డిసెంబర్ 15 [redacted] నిరాదాన్ని విశ్వరాజ్య సమితికి నివేదించాలనే యిప్పటికీ గ్రీస్ అభిలషిస్తున్నదనీ, అంతేగాని అట్లాంటిక్ కూటమి, యీ అంశాన్ని చర్చించాలన్న టర్కీ వాదనకు తాము కట్టుబడి ఉండవలసిన అవసరంలేదనీ గ్రీక్ విదేశాంగ మంత్రి శ్రీ ఇవాంజలస్ ఎవరాఫ్ చెప్పారు.

బ్రిటిషు నౌకాదళ శాఖ మంత్రి శ్రీ లెన్నాక్సబాయిడ్ అంకారాకు బయలుదేరుతున్నారు. వీరు, బ్రిటిషు ప్రతిపాదనలను, టర్కీ వాయిదాలతో అర్థిస్తారు.

హంగరీ యువక రక్షక సంఘం

వియన్నా, డిసెంబరు 15 : హంగరీ కమ్యూనిస్టు యువజనఉద్యమం స్థానే యువకుల రక్షకసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు బుడాపెస్టురేడియో ప్రకటించింది. ఈ కొత్తసంఘం కొంతవరకు బాలభటసంఘం పద్ధతిలో ఉంటుంది.

ఈ కొత్తసంఘం, బాలభటఉద్యమ సిద్ధాంతాలను ఆమోదించనప్పటికీ అందులోని శిబిరాలు తదితర, ఉత్తమ అంశాలను మాత్రం ఉపయోగించుకుంటుందని యీ రేడియో తెలియజేసింది.

పాత ఉద్యమంలోని తప్పిదాలను యీ కొత్తసంస్థ తొలగిస్తుందని బుడాపెస్టురేడియో పేర్కొన్నది.

పాశ్చాత్య విలేఖరుల బహిష్కారం

బుడాపెస్టు, డిసం 15: లండన్ డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రికా విలేఖరి శ్రీ రిచర్డ్‌కిలియన్, అమెరికా వార్తా సంస్థప్రతినిధి శ్రీఎరిక్ వాహాలను హంగేరీనుంచి బహిష్కరిస్తూ జారీ అయిన ఉత్తరువును, ప్రభుత్వం, 24 గంటల కాలం నిలిపివేసింది.

దేశం నుంచి వెళ్లిపోయేందుకుగాను వీరికి మంజూరుచేసిన 11 గంటల వ్యవధి అల్పమనీ, కాబట్టి ఈ గడువును పెంచాలనీ యిక్కడి అమెరికా రాయబారి కోరిక కారణంగా, ప్రభుత్వం యీ బహిష్కరణ ఉత్తరువును 24 గంటల సేపు నిలుపుదల చేసింది.

ఈ విలేఖరులు కార్మికులను రెచ్చగొడుతున్నారని అధికారులు చెప్పారు.

సహారా అభివృద్ధికి ప్రత్యేకసంస్థ

పారిస్, డిసెంబరు 14 : [redacted] ఎడారిలో అంతర్లీనంగావున్న అపారవస్తుసంపదను ఉపయోగంలోకి తేవటం ద్వారా అక్కడి ప్రజల జీవనప్రమాణాన్ని పెంపొందించే నిమిత్తం, ఒక సంయుక్తసంస్థ స్థాపన ఫ్రెంచి పాలనసభ ఆమోదించింది.

ఏజంట్లు కావలయును

డబ్బు సంపాదనకు ప్రతివారికి సువర్ణవకాశము. వివరములకు ఈ దినపు వారికి వ్రాయుడు:- India Button Co., Bara Bazar, Calcutta-7.

అమ్మకము

దినుసుతి కాబడిన 4" సైజుగల పాత ఉక్కు విక్టోరియన్ పైపులు రెడీస్టాకు నుండి లభ్యమగును. వివరములకు: K. T. Steel Industries Private Ltd., Broach Street, Dana Bunder, Bombay-9కి వ్రాయవలెను.

లైట్ హౌస్ డిపార్టుమెంటు

విశాఖపట్నం, డాల్ఫిన్స్ నోస్ హిల్‌పద్ద పవర్ హౌస్ అపార్టుమెంట్లకు క్వార్టర్లు నిర్మించు నిమిత్తమై నిర్ణీతమైన ఫారములో టెండర్లు కోరబడుచున్నవి. పదరు టెండరు ఇంజనీరు ఇన్ ఛీఫ్, లైట్ హౌస్ డిపార్టుమెంటు, మినిస్ట్రీ ఆఫ్ ట్రాన్స్‌పోర్టు, న్యూఢిల్లీ వారికి 1957 జనవరి 10 వ తేదీ సా॥ 4 గంటలు దాటకుండా చేరవలెను. ఉచితముగా టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. ఎట్టి పేటు ఖరీదు రు. 49000 బయానా డిపాజిట్టు మొత్తం రు. 1000. DA-771 (15).

శ్రీబృహత్త్రోత్ర రత్నాకరం

(ప్రథమ భాగము)

264 దివ్యస్తోత్రములు 8,673 పుణ్యశ్లోకములు. నిత్యపారాయణయోగ్యములైన సర్వదేవత ప్రార్థనలు. విఘ్నాయక 5, సుబ్రహ్మణ్య 70, శివ 68, శ్రీరామ 24, కంగాదితీర్థ 20, శ్రీదేవి 27, సర్వగ్రహ 36, వేదాంత 11, సవిన ముద్రణము.

గ్లేసు ప్రతి రెక్సిన్ టెండు. ధర రు. 6-0-0. పోస్టేజి 1-6-0.

* మంత్ర రత్నాకరము *

దేవతలమూలమంత్రములు 271, ధ్యాన చిత్రములు 85, యంత్రములు 88, కవిత విషయములకు వ్యాఖ్య, యంత్రోద్ధారము, దేవపూజ, నిత్యార్చన, మంత్రశుద్ధి, షట్కర్మ నిరూపణములు. 912 పేజీలు. పాత కూర్పు. కొద్ది ప్రతులున్నవి. ధర రు. 12/- పోస్టేజి 1-8-0.

M. G. Subbaraya Sastry & Sons 15, Krishna Agraharam, MADRAS-1

భారత ప్రభుత్వము (ఆహార శాఖ)

టెండరు నెం. CL. 1/91560/56/A-6

విశాఖపట్నం రేవుద్వారా 1957 58 సం॥ న భారతప్రభుత్వం వారు దిగుమతి చేసికొను, ఆహార ధాన్యములు, పిండి, ఎఱువులు, పంచదార, మరియు ఇతర సరకులు హాండిల్ చేయుటకు క్లియరింగు ఏజెంటును నియమించుటకై, రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), సదరన్ రీజన్ మద్రాసు. వారు టెండరు కోరుచున్నారు. ఈనోటీసు పంపబడినమూడు పక్షాల టెండర్లు, 2-1-57, తేదీ సా॥ 8 గంటలకు అందినవి నిరయించిన టెండరు ఫారములు వారికి చేరవలెను. (ఈ ఫారములు మార్పుకొనగూడదు) వీనిని నెం. 20, లజ్ అవిన్యూ, మైలాపూర్, మద్రాసు 4 నందలి వారి ఆఫీసుద్వారా, ఫారము 1 టికి రు 5/ వంతున చెల్లించి పొందవలెను. (ఈసొమ్ము తిరుగురాదు.) DA-401 (27)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

విద్యుచ్ఛక్తి శాఖ

క్రింద వివరించిన ప్రకారం గూడూరు సందలి డిపార్టుమెంటు సెంట్రల్ స్టోర్సులో లభించగల తుక్కు సామగ్రి కొనుగోలుచేసి తీసికొనిపోవుటకు సీలువేసిన టెండర్లు 5-1-1957 తేది సా॥ 2 గంటల లోగా దాఖలు చేయుకోరబడుచున్నవి.

1. ఎ. సి. ఎస్. ఆర్. స్క్రాప్-సుమారు 27,468 పౌనులు.
2. కాపర్ స్క్రాప్ - సుమారు 5,878 పౌనులు.
3. బరాస్ స్క్రాప్ - సుమారు 98,384 పౌనులు.

కొనదలచినవారు టెండరువివరములను యీ ఆఫీసునందలి చీఫ్ అకౌంటెంటు గారిద్వారా అమ్మకపు పన్నుతో సహా రూ. 1-0-0 స్వయంగా లేక మనియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును. చెక్కు లేక డిమాండ్ డ్రాఫ్ ద్వారా చెల్లించినచో ఆలస్యము జరుగవచ్చును.

ఓ. తిమ్మయ్య,
మూపరింటెండింగ్ ఇంజనీరు,
కళాస్ట్రక్షన్ సర్కిల్, బళ్లారి.

భారత ప్రభుత్వం ఆహారశాఖ

టెండరు నోటీసు

నెం. ST. I/89612/56/A.

1957 ఫిబ్రవరి 1 వ తారీఖు నుండి ఒక సంవత్సరముపాటు విశాఖపట్నం సెంట్రల్ స్టోరేజి గోడవునులవద్ద నుండి ఆహారవస్తువులు, పిండి, పంచదార, ఎఱువులు, తదితర వస్తువులు మరియు గోనె లేక స్టేపుల్సు హాండిలింగ్ చేయుటకై లేబర్ మరియు ట్రాన్సుపోర్టు కంట్రాక్టర్లను నియమించు నిమిత్తమై సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు నిర్ణయించిన ఫారములో రీజనల్ డైరక్టర్ (ఫుడ్) సదరన్ రీజియన్, 'మంగళ విలాస్', 20 లజ్ ఎవిన్యూ, మద్రాస్ వారికి 1957 జనవరి 8 వ తేదీ సా॥ 4 గంటల లోపుగా చేరవలెను. టెండరు ఫారములు తూర్చబడవు. సదరు ఫారములను పై ఆఫీసు నుండి ఫారము 1కి రు. 5 0-0 కొక్కు రూపమున చెల్లించి పొందవచ్చును. చెల్లించిన డబ్బు వాపసుచేయబడదు. డబ్బు చెల్లించగా పొందిన రశీదును టెండరుతో జతపరచవలెను అట్లు చేయనట్టి టెండర్లు అంగీకరింపబడవు. DA-401 (26)

టెండరు నోటీసు

ఈ దినపు సంతకము చేసిన వారివద్దగాని, వారి అధికారము పొందిన వారి వద్దగాని రేపటి పురపాలక సంఘ కార్యాలయములో ది 27-12-56 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఈ దినపు వుదహరించిన పనికి సీళ్ళు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. అదే తేదీ సాయంత్రం 4.30 గం.కు టెండరు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారులకాని, వారి ఏజంట్ల ఎదుట తెరువబడును.

పొడుకుపు కాంపౌండ్ వాలు కట్టుటకు డిపాజిట్టు రు. 127/-

తదితర విషయములు ఆఫీసు పని చేయు కాలములో కోరిక పై పురపాలక సంఘ కార్యాలయము నుండి పొందవచ్చును.

స్పెషల్ ఆఫీసరు, రేపల్లె మున్సిపాలిటీ

ఏలూరు మునిసిపాలిటీ నోటీసు

ఏలూరు మునిసిపల్ కమీషనరు గారిచే 28-12-56 తేది సా॥ 4 గంటల వరకు టెండరు ఫారములో కోరినట్లు, వాటర్ వర్క్సు పంపింగు స్టేషన్‌కు ఎలెక్ట్రికల్ మరియు, మెకానికల్ స్టోర్ సామగ్రి, 1956-57 సం॥కు అవసరమైనవి, సప్లయి చేయుటకై సీలు వేసిన టెండర్లు దాఖలు చేసికొనబడును. టెండరు బయానా రు. 100/-. టెండరు ఫారములకుగాను మునిసిపల్ ఖజానాలో రు. 1/- చెల్లించి, ఫారములు పొందవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, ఏలూరు, 11-12-56. | టి. కమలవిష్ణు, కమీషనరు.

నెహ్రూ ఈడెన్ చర్చలు

1వ పేజీ 4వ కాలంతరువాయి

నిశ్చయించుకున్నారు. అందువల్లనే అమెరికానుంచి తిరిగి వస్తున్నప్పుడు పర్ ఆంతోనీని కలుసుకుంటానని శ్రీ నెహ్రూ పారిస్‌లో అన్నారు. లండన్ చేరుకు వేసరికి ఈ సమావేశం ఖాళీ మైంది. పశ్చిమ ఆసియాలో బ్రిటిషు-ఫ్రెంచి-ఇజ్రాలీ దురాక్రమణ, హంగరీలో రష్యాప్రమేయం అనంతరం ఈ ఇద్దరు రాజకీయ వేత్తలు ఇవాళనే కలుసుకున్నారు.

ఇంతకుపూర్వం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ భారతి ప్రధాని తాను ఈ సమావేశానికి ఆమోదించానని, అయితే ఇప్పుడు దీర్ఘమైన చర్చలకు ఏమీ సావకాశం లేదని, ఏమి చర్చించేది గూడా తెలియదని అన్నారు.

ఈ సమావేశం నిమిత్తం 10 డౌనింగు వీధికి పోయినప్పుడు కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి ఎరల్ హోం భారతి ప్రధానికి స్వాగతం ఇచ్చారు. సమావేశం అనంతరం పర్ ఆంతోనీ ఆయన వెంట సింహద్వారందాకా వచ్చి, చిరునవ్వుతో, కరచాలనం చేశారు.

మధ్యాహ్నం ఈ సమావేశం జరిగింది. పాయింట్రం బ్రిటిష్ పేదూషర్ జనరల్ పర్ వాల్టర్ మాంక్టన్ భారతి హైకమిషనర్ కౌర్యాలయానికి వచ్చి ప్రధాన మంత్రి పీ రిద్దరిమధ్య మరో 30 నిమిషాలపాటు మంతనాలు జరిగాయి.

ఆ అనంతరం శ్రీ నెహ్రూ అమెరికా అధ్యక్షుని స్వంతి విమానం "కాలింటెన్"లో అమెరికాకు బయలు దేరి వెళ్ళారు.

అమెరికా రాయబారి శ్రీఎన్ థోర్ ఆల్‌డిచ్, బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాలమంత్రి ఎరల్ హోమ్, భారత హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి ఇంకా ఇతరదేశాల రాయబారులు విమానాశ్రయం దాకా వచ్చి ఆయన్ను సాగనంపారు.

భారతదేశం వెళ్లి శ్రీ నెహ్రూతో మాట్లాడి వచ్చిన శ్రీ షెర్మన్ కూపర్ తన వివేదికను శ్రీ ఐసెన్‌హోవర్‌కు సమర్పించారు. శ్రీ ఐసెన్‌హోవర్ స్టేటుశాఖ ఉద్యోగులను, ప్రస్తుతం శ్రీ డలెస్ స్థానే విదేశాంగమంత్రిగా వుంటున్న శ్రీ హెర్టర్ హోవర్‌ను, ఉపవిదేశాంగమంత్రి శ్రీ విలియం కాంట్రీని పిలిపించి వారితో మాట్లాడారు.

అమెరికాలో ఉద్యోగులు పూర్వం 1949లో శ్రీ నెహ్రూ వారి రాకకు, ఇప్పటిరాకకు రేడా ఉన్నదని భావిస్తున్నారు. 1949 లో శ్రీ నెహ్రూముఖ్యంగా ఆర్థిక సమస్యలనుగురించి మాట్లాడానికి, భారతదేశాన్ని అమెరికా సహాయాన్ని కూర్చి మాట్లాడానికి వచ్చారు. ఇప్పుడిట్లా కాక రాజకీయ సమస్యలను గురించిమాట్లాడానికి వస్తున్నారు. 1949 కి ఇప్పటికిమధ్య శ్రీ నెహ్రూ ప్రపంచ రాజకీయరంగంలో విశిష్టమైనవ్యక్తిగా తయారైనారు. కొరియా విషయంలో, ఇండో-చైనా విషయంలో, ఆయనా విధానాన్ని ప్రపంచం అంగీకరించక తప్పింది కాదు. చైనా విషయంలో ఆయన వైఖరిని ప్రపంచం మన్నిస్తున్నది. ఇందులో బాండుంగ్ సభి ఒకటి జరగడం, బాండుంగ్ పద్ధతి అంటూ ఒకటి ఏర్పడటంగూడా జరిగింది. ఇప్పుడు పశ్చిమఆసియా వ్యవహారం పెకి ఉదిరింది. ఇందులోగూడా శ్రీ నెహ్రూ శిష్టమైన పాత్రను నిర్వహించారు. ఇది అన్నీ ఆలోచించుకొన్న, అమెరికా ఉద్యోగులు శ్రీ నెహ్రూ రాకకు అమిత ప్రాముఖ్యం ఇస్తున్నారు.

అదీకాక శ్రీ కూపర్ తన వివేదికలో శ్రీ ఐసెన్‌హోవర్ భారత ప్రధాని ఆర్థికనీతిని, విదేశాంగనీతిని దక్కగా విడమరిచి వివరించి ఇచ్చినట్లు తెలుస్తున్నది. అందువల్ల విశాలలలో సైన్యాలు ఉండడం విషయంలో, సైనికమండలాల విషయంలో ఆయుధ సహాయ కార్యక్రమాల విషయంలో శ్రీ నెహ్రూ విధానాలను గురించిన జ్ఞానం కొంతివరకు శ్రీఐసెన్‌హోవర్‌కు ఉదయించినట్లు తెలుస్తున్నది.

భారతదేశంపట పాకిస్తాన్ వైఖరి గూడా ఇప్పుడు ఈయనకు పరిగ్రాహ్యమవుతున్నదంటున్నారు. కాశ్మీర్ సమస్యకు, ఈ సైనికకూటాలకు వున్న సంబంధం గూడా అవగతి మౌతున్నదంటున్నారు.

'గమనించారా?' అని మంత్రి ప్రశ్న

(1 వ పేజీ 7 కాలం తరువాయి)

పాలకపంఘం ఇళ్లుకట్టిస్తున్న దోమలగుడా ప్రాంతాన్ని మంత్రి చూచారు. మంత్రి అడుగగా కమీషనరు ఇట్లా చెప్పారు: "పురపాలక సంఘం ఆజమాయిషీలో 2500 మంది పాకీపనివాళ్ళు పనిచేస్తున్నారు. వాళ్ళకోసం ఇక్కడ 56 ఇళ్ళు కట్టించాం కిందటి సంవత్సరం 200 ఇళ్ళు, ఈ సంవత్సరం వంద ఇళ్ళు మంజూరయినవి. ఇంటికి రూ 2800 ఖర్చుచేసి ఒక గది ఇళ్ళను కట్టిస్తున్నాం. ఆజాంపురా ఘూజేకా కాబర్, ఫలక్‌నూమాలవద్ద ఇటువంటివి 200 ఇళ్ళున్నవి. దోమలగుడాలో కట్టేఇళ్ళకు ఇనుముదొంకక పని ఆగిపోయింది. పని వాళ్ళకు సెలకు రూ 18 నుంచి రూ 22 వరకూ వేతనం రూ 26 భత్యమూ ఇస్తున్నాం. ఇందులోనే ఇంటి అద్దె ఖర్చు రూ ఉన్నది."

"పశ్చిమకోసం కట్టించిన ఇళ్ళకు సెలకు రూ 2 అద్దె వసూలుచేస్తున్నాం. మిగతా అద్దె భత్యం రూ 3 వాళ్ళకు ఇవ్వకలసిందిగా పారిశ్రామిక న్యాయసూత్రం తీర్పు చెప్పింది. పశ్చిమ సంఘం ఇక్కడ ఒక కిడియోనూ, ఒక పాఠశాలనూ ఏర్పాటుచేస్తాం. మేస్త్రీల కోసం కట్టించిన ఇళ్ళకు సెలకు రు 4-4-0 అద్దె వసూలు చేస్తున్నాం. ఈ విధంగా క్రమంగా పురపాలక సంఘం అధ్యర్యంలోని పనివాళ్ళందరికీ వసతి కలిపిస్తాము."

ప్రజా సౌకర్యాలు

మంత్రికి పురపాలకసంఘం అధ్యక్షుడు ఇట్లా చెప్పారు: "మా పురపాలకసంఘం ఆదాయం రు 48 లక్షల నుంచి రు 74 లక్షలకు ఇప్పుడు పెరిగింది. ఈ సంవత్సరం రు 90 లక్షల ఆదాయం వస్తుందని అందనా. రు 10 లక్షలు ప్రజాసౌకర్యాలకోసం ఖర్చు చేస్తున్నాం. ప్రధానరహదారుల మీద పశువులు తిరుగుడు నిషేధించాం. ఇప్పుడిట్లా కాక రాజకీయ సమస్యలను గురించిమాట్లాడానికి వస్తున్నారు. 1949 కి ఇప్పటికిమధ్య శ్రీ నెహ్రూ ప్రపంచ రాజకీయరంగంలో విశిష్టమైనవ్యక్తిగా తయారైనారు. కొరియా విషయంలో, ఇండో-చైనా విషయంలో, ఆయనా విధానాన్ని ప్రపంచం అంగీకరించక తప్పింది కాదు. చైనా విషయంలో ఆయన వైఖరిని ప్రపంచం మన్నిస్తున్నది. ఇందులో బాండుంగ్ సభి ఒకటి జరగడం, బాండుంగ్ పద్ధతి అంటూ ఒకటి ఏర్పడటంగూడా జరిగింది. ఇప్పుడు పశ్చిమఆసియా వ్యవహారం పెకి ఉదిరింది. ఇందులోగూడా శ్రీ నెహ్రూ శిష్టమైన పాత్రను నిర్వహించారు. ఇది అన్నీ ఆలోచించుకొన్న, అమెరికా ఉద్యోగులు శ్రీ నెహ్రూ రాకకు అమిత ప్రాముఖ్యం ఇస్తున్నారు.

అదీకాక శ్రీ కూపర్ తన వివేదికలో శ్రీ ఐసెన్‌హోవర్ భారత ప్రధాని ఆర్థికనీతిని, విదేశాంగనీతిని దక్కగా విడమరిచి వివరించి ఇచ్చినట్లు తెలుస్తున్నది. అందువల్ల విశాలలలో సైన్యాలు ఉండడం విషయంలో,

పన్నుల వసూలు

మంత్రి ఇట్లా చెప్పారు. "ఈ పద్ధతి ఎంతవరకూ యుక్తమైనదీ ఆలోచించండి. మదరాసు పురపాలక సంఘానికి రు 8 కోట్ల ఆదాయం వస్తుంటే పదిలక్షల జనాభావున్న ఈ పురపాలకసంఘానికి కనీసం రు 2కోట్ల ఆదాయమైనా రావాలి. ఆదాయాన్ని మీరు ఎక్కువ చేస్తే ప్రజాసౌకర్యాలను ఏర్పాటు చేయగలుగుతారు. మీరు మందకొడిగా ఉన్నారనీ, సమర్థవంతంగా పనిచెయ్యడం లేదనీ పత్రికలలో వస్తున్న విమర్శలను గమనించి పనిరాన్ని బాగు చేసుకోవాలి.

పన్నుల బకాయిలు

పన్నుల బకాయిల పద్దును పెరిగిపోకుండా అయిదు సంవత్సరాలలో రు. 9 లక్షలు రద్దు చేశామని మరొక ప్రశ్నకు కమీషనరు చెప్పారు. ఇంకా కట్టుబిట్టంగా పన్నులు వసూలు చేసేటట్టు చూడవలసిందిగా మంత్రి చెప్పారు.

నగరంలో మూత్రశాలలను కట్టించి మూడు సంవత్సరాలయినా శుభ్రం చేయిస్తామంటే వాటి నిర్వహణాధికారం పబ్లిక్ వర్క్సు శాఖ పురపాలక సంఘానికి ఇవ్వడం లేదని పురపాలక సంఘం అధ్యక్షుడు చెప్పారు. ఈ సందర్భంలో యాభై అరవైపార్లు ప్రభుత్వాన్ని తాము కలుసుకున్నామన్నారు. వీటికి నీరు ఇవ్వడానికి అక్టోబరు 15 వ పరిష్కారం అయింపన్నారు.

నగరంలో పలభై ఆటస్థలాలూ, ఉద్యానవనాలూ, పాఠశాల ముప్పయి రేడియోలూ ఉన్నయ్యనికూడా మంత్రికి శ్రీ కిషన్‌లాల్ చెప్పారు. మొత్తంఆదాయంలో పిబ్బందికి నూటికి రు 55 ఖర్చు అవుతుందనీని మరొక ప్రశ్నకు కమీషనరు చెప్పారు.

సుల్తాన్ బజారు

జనంతో కిటకిటలాడే సుల్తాన్ బజారును మంత్రి చూచారు. అక్కడ రు 15 వేల ఖర్చుతో పురపాలక సంఘం కట్టించిన భూగర్భ మరుగుదొడ్డిని మంత్రి చూచారు. ఇటువంటి వాటిని మరికొన్నింటిని కట్టించవలసిందిగా మంత్రి సూచించారు.

తరువాత కోట సమీపంలోని మంచినీటి చలివేంద్రను మంత్రి చూచారు. సుల్తాన్ బజారు రస్తాను ఇక్కడ విస్తృతం చేయిడానికి చాలా మొత్తం కావాలి. అది సాధ్యంకాదని మంత్రికి కమీషనరు చెప్పారు.

ఇస్లామియా బజారు

ఇస్లామియా బజారులో రు 2 లక్షలు పెటి పురపాలకసంఘం కట్టిస్తున్న అంగడి (మార్కెట్టు) మంత్రి చూచారు. కందుపాము మార్కెట్టులో పళ్ళవర్తకులకు కొన్నికొట్లను కేటాయించడంలో జరిగిన అక్రమాలను సరిచేయడానికి ప్రయత్నిస్తున్నామని మంత్రికి పురపాలకసంఘం అధ్యక్షుడు చెప్పారు.

తరువాతి మూసీనది సమీపంలోని మరికొన్ని ప్రాంతాలను మంత్రి చూచారు. పెడిపోకుండా పళ్ళను నిలవచేసే శీతలీకరణ కేంద్రం నిర్మాణం (కోల్డ్ స్టోరేజి) సందర్భంలో మూర్తెట్టు కట్టే స్థలాన్ని మంత్రికి కమీషనరు చిత్రీకరించారు. డబ్బు వెందుకు పని ప్రస్తుతానికి నిలిపివేశామన్నారు.

మూసీనది ప్రాంతం

మూసీనదిలో ఎక్కడపడితే అక్కడ మురుగునీరు వెళ్ళేపద్ధతిని తగ్గించి మురికి నీరు గొట్టాలను ఏర్పాటుచేసి వదిలే నీరు నిలవచేసే ఏర్పాటుచేయించి, విహారస్థలాలను రూపొందించే విషయం ఆలోచించవలసిందిగా ఉద్యోగులకు మంత్రి సలహా చెప్పారు.

బాగా అభివృద్ధి ప్రాంతాలనూ తదితర ప్రాంతాలను ఇవాళ్ళ మధ్యాహ్నం మంత్రి చూచారు. ఇంకా బాగుపడవలసిన ప్రాంతాలను చూచి పరిస్థితి పూర్తిగా అవగాహన చేసుకోదలిచానని పురపాలకసంఘం అధికారులకు మంత్రి చెప్పారు. ఈ పరిశీలన అయినతరువాత పురపాలక సంఘం అధికారులు స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శినీ ఇతర ఉద్యోగులనూ పచివాలయంలో కలుసుకుని నగరంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి వ్యవహారం చర్చించాలని మంత్రి చెప్పారు.

తరువాత పురపాలకసంఘం అధ్యక్షుడు ఇటా విన్నవించారు: "ప్రభుత్వం పాలుకు రూ 18 లక్షలు సహాయంగా మాకు ఇస్తున్నది. దాన్ని ఇంకా ఎక్కువచెయ్యాలి. ప్రభుత్వం ఇంకా ఎక్కువ డబ్బుఇస్తే ఇంకా ఎక్కువ సౌకర్యాలు ప్రజలకు మేము ఏర్పాటుచేసే వీలుంటుంది. ప్రజలపద్దు పురపాలకసంఘం అప్పతీసుకు నేందుకు అనుమతించాలి. మేముచేసే కృషిఫలితం ప్రజలు ఇచ్చే సహకారంపైకూడా ఆధారపడి ఉంటుంది. ఇతోధికంగా ప్రజల సహకారం మాకు లభించగలదని ఆశిస్తున్నాం."

పురపాలకసంఘ ఆదాయాన్ని ఎక్కువచేసే మార్గాలను ఆలోచించవలసిందిగా మంత్రి సలహాచెప్పారు.

ఎన్నికల్లో ప్రజాపార్టీ పోటీ

కాంగ్రెసుతో

బెజవాడ, డిశంబరు 16: వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుతో సంబంధం లేకుండా, ప్రత్యేకంగా పోటీచేయాలని ప్రజాపార్టీ నిర్ణయించింది.

తెలంగాణాలో జరిగే శాసనసభ ఎన్నికలలోను, ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు ఎన్నికలలోను అభ్యర్థులను నియమించడానికి ఒక పార్లమెంటరీ సంఘాన్ని నియమించారు.

అనుకొన్న మాటకు విరుద్ధంగా మంత్రివరంలో తమ పక్షానికి ప్రాతినిధ్యం ఈయనందుకు ప్రభుత్వాన్ని ఖండించారు.

ఎన్నికల నిర్వహణకు త్వరలో నే హైదరాబాదులో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారు. (స్వ. వి.)

తమిళనాడు సోషలిస్టు సభ

మధురాంతకం, డిశంబరు 15: వచ్చే ఎన్నికల కార్యక్రమాన్ని రూపొందించడానికి జరిగే తమిళనాడు సోషలిస్టుమహాసభను ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపక్ష అధ్యక్షుడు శ్రీ పి. వి. జి. రాజు ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశం రెండురోజులు జరుగుతుంది.

ఇతర పక్షాలతో ఎన్నికలపొత్తుకూడదనీ, ఐతే, పార్టీ సూత్రాలకు భంగం లేకుండా ఇతర పక్షాలతో పొత్తులను పదుర్చుకోవచ్చునని, డా॥ విడిస్టాక్ వివాదం జాతీయ వ్యతిరేకమనీ శ్రీ రాజు అన్నారు. పార్టీ సూత్రాలకు అనుగుణంగా ప్రజలకు వ్యతిరేకంగా నిరసనలు తీసికొనలసి వచ్చినా వెనుకకంజ వేయరాదనీ, ఏడు, లేదా పదేళ్లలో అధికారం చేజిక్కించుకోగలరనీ, అందువల్ల సరియైన నిర్ణయాలే తీసికోవాలనీ ఆయన అన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ యస్. బి. ఆదిత్యన్ మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రానికి తమిళనాడుఅని పేరుపెట్టాలని ఆందోళన చేయాలన్నారు.

టిపిక్ క్యారియర్లు దొంగిలించే విద్యార్థి

ఒంగోలు, డిశంబరు 9: ఉన్నతి పాఠశాలలో చదివే ఒక విద్యార్థిని సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. ప్రభుదాసు అరెస్టు చేసి చాలా టిఫిన్ క్యారియర్లు కనపడ్డుకున్నారు. ఉన్నతిపాఠశాలలోను, కళాశాలలోను, విద్యార్థులు పోగొట్టుకున్నవి చాలా ఇందులో వున్నాయిట.

సుల్తాన్ బజారు రస్తాను ఇక్కడ విస్తృతం చేయిడానికి చాలా మొత్తం కావాలి. అది సాధ్యంకాదని మంత్రికి కమీషనరు చెప్పారు.

భారత బ్రిటన్ సంబంధాలు

విషాతం లేదని నెహ్రూ ప్రకటన

సూయజ్ పరిస్థితి మెరుగు

లండన్, డిశం 15: బ్రిటన్, భారతదేశాల మధ్య కొన్ని సమయాల్లో తీవ్ర అభిప్రాయభేదాలు ఉత్పన్నం అయినప్పటికీ ఉభయుల స్నేహసంబంధాల్లో మార్పురాలేదని లండన్ విమానాశ్రయంలో శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ ఈడెన్‌తో సమావేశం కావటానికి ముందు, పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీ నెహ్రూ మాట్లాడారు,

శ్రీ ఈడెన్‌తో సఖ్యం నెరపబోతున్నారా అన్న ఒకవిలేఖరిప్రశ్నకు శ్రీ నెహ్రూ యీ విధంగా జవాబు చెప్పారు. "మేము పోట్లాడుకోలేదు. అందువల్ల సఖ్యం నెరుపుకోవలసిన ప్రశ్నకే లేదు. మేము బ్రిటన్‌ను విమర్శించామేగాని పోరాడలేదు. కొన్ని సమయాల్లో తీవ్ర అభిప్రాయభేదాలు వచ్చాయి అంతిమూలించేతమా పుభయుల స్నేహవైఖరిలో మార్పు సంభవించినట్లు అనుకోరాదు." సూయజ్ పై మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ యీ విధంగా చెప్పారు. "లాగడకంటె సూయజ్ పరిస్థితి యిప్పుడు చాలావరకు ఆశాజనకంగా ఉన్నదిఅయితే కొన్ని చిక్కులు గూడా ఉన్నాయి."

"పశ్చిమాసియాలో సోవియట్ విజృంభణ, ప్రమాదకరమైనదని భావిస్తున్నారా అనే ప్రశ్నకు ప్రధాని యీవిధంగా జబాబు చెప్పారు: "ఇది గడ్డు ప్రశ్నలు. మన మనస్సులలో భయభ్రాంతులకు తావులేకుండా, యీ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే దృఢత్వంతో వ్యవహరించేయెడల ఎలాంటి ప్రమాదం తలెత్తేందదు."

ఐసెన్‌హోవర్‌తో తాము జరుపనున్న సంప్రదింపులకు ఒక నిర్మితి కార్యక్రమం ఏదీలేదనీ, కాని వివిధ సమస్యలపై పరస్పర అభిప్రాయాలను అవగాహన చేసుకోవటం జరుగుతుందనీ పత్రికాసీయా. హంగరీ పరిస్థితులపై కూడా చర్చ జరుగుతుందని నెహ్రూ అన్నారు.

హంగరిపై బారతవైఖరి

"హంగరీలో రష్యా జోక్యాన్ని ఖండించటంలో మీరు కొంత వెనుకంజ వేయటం జరిగిందా?" అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

హంగరీనుంచి విదేశీ సైన్యాలు తప్పకొనాలనీ, హంగరీ భవిష్యత్తును ఆ ప్రజలే నిర్ణయించుకోవాలనీ తాము ఆరంభంనుంచీ కోరుతున్నామని శ్రీ నెహ్రూ చెప్పారు. యథార్థ పరిస్థితులను తెలుసుకొని నిర్మాణాత్మకమైన సహాయం చేయటం భారతదేశం అభిమతమనీ, యిప్పటికీ, హంగరీ విషయంలో ఒక నిశ్చిత అభిప్రాయం లేనందువల్ల, ప్రస్తుతం కచ్చితంగా ఏదీ చెప్పలేమనివివరించారు.

చైనాపై మధ్యవర్తిత్వం లేదు

కమ్యూనిస్టు చైనా, అమెరికాల మధ్య తాము మధ్యవర్తిత్వం నెరపబోవటం లేదనీ, చైనాతో భారతదేశం వలె అమెరికా గూడా స్నేహ సంబంధాలను పెంపొందించుకునే పక్షంలో తాము సంతోషిస్తామని శ్రీ నెహ్రూ చెప్పారు.

క్రిస్మస్ యిక్కడే గడుపుతాను

విద్యార్థిదశ పిన్నుట తాము ఇక్కడ క్రిస్మస్ గడపలేదనీ, యీ కొంతసేపు తిరుగు ప్రయాణంలో పూర్తిచేసుకుంటామనీ భారతి ప్రధాని చెప్పారు.

కరాచిలో ధరలు

ఒక్క వారంలో 40% పెరుగుదల

కరాచి, డిశంబరు 15: కరాచిలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈవారం మొదట్లో ఉన్న ధరలు నిన్న పాయంకాలానికి నూటికి 15 మొదలు 40 వంతులవరకూ అధికం అయ్యాయి. విదేశాలలో తయారైన బ్లేడ్లు, సోప్, పౌడరు, టూత్ పేస్ట్ మొదలైన డైనందినోపయోగ వస్తువులు చాలా తక్కువగా ఉన్నాయి. ఈవస్తువుల సరఫరాకు సమితితో సహా అవసరమైన చర్యలన్నీ తీసికొంటామని ప్రభుత్వం హామీఇచ్చినా, ఈ వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇందుకు రెండు కారణాలున్నాయట. దేశంలో ఉత్పత్తిఅయ్యే వస్తువుల వాడకానికి వీలుగా ఈ వస్తువుల దిగుమతులను తగ్గిస్తున్నట్లు గతసంవత్సరం ప్రభుత్వం ప్రకటించడమూ, కొన్ని వస్తువుల దిగుమతికి విదేశద్రవ్య మారక ప్రమాణాలను వాలుసువంతులకూ తగిన్పారని పత్రికలలో వెలువడిన వార్తలూ ఈ ధరల పెరుగుదలకు కారణమట.

ఆంధ్రప్రదేశ్‌కు శ్రీరామరక్ష

శ్రీరాములు వర్ధంతిలో ప్రసంగాలు

మద్రాసు, డిసెంబరు 16: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చతుర్థ వర్ధంతి పొట్టి శ్రీరాములు స్మారక సమితి యాజమాన్యాన నిన్న గోఖలే హాలులో శ్రీ డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామినాయుడు అధ్యక్షతను జరిగింది.

శ్రీ కృష్ణస్వామి నాయుడు యిలా చెప్పారు:

"చెన్నపట్నం తెలుగు వారయిన పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగం ఫలితముగా ఆంధ్రరాష్ట్రం పిడ్డించిన దంటే ఆ గౌరవం మద్రాసు తెలుగువారికి చెందినదని నా విశ్వాసం. భాషావారి రాష్ట్రాలు ఏర్పడ్డప్పటికి ఆయా భాషా రాష్ట్రాల ప్రజలకు పరస్పరం ద్వేషించుకోవడం తగదు. అందరూ భారతీయుల మనే సమైక్యతాభావంతో దేశపురోభివృద్ధికి కృషి చేయడం అవసరం. శ్రీరాములు ఆశయాలను అనుసరించి ఆంధ్రులెల్లరు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడుతూ ఆయన ఆత్మకు శాంతికలుగజేయాలని కోరుతున్నాను."

శ్రీ నిడదవోలు వెంకటరావు శ్రీరాములు స్మారక పద్యరత్నాలను చదివారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం యిటా అన్నారు: "శ్రీరాములు పేరు స్మరించకుండా మనం యే కార్యమూ ప్రారంభించడమను. అన్ని పనులూ శ్రీరామరక్ష అని ప్రారంభించడం మన ఆచారం. దానిబట్టి మనకేళలో శ్రీరాములనితత్వం ఎలా మిళితమైపోయి ఉన్నదో విదితమౌతుంది. ఆరామునిలో శ్రీ పొట్టిశ్రీరాములు ఆత్మలో కూడా ఉంది. పొట్టిశ్రీరాములు తనఆత్మ బలిదానంవల్ల ఆంధ్ర రాష్ట్రాన్నే కాకుండా భారతరాష్ట్రాల స్వరూపాన్నే మార్చగలిగారు. ఆయన యీ విధంగా ఆధ్యాత్మిక త్యాగబలం ప్రభావాన్ని ప్రపంచానికి

పన్నులు వసూలు అధికారాలు

(1వ పేజీ శివశాలం తరువాయి)

కొత్తపన్నుల బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ చెప్పారు. పన్నుల వసూలుకోసం ప్రభుత్వానికి ఎక్కువ అధికారులు కావాలనీ, త్వరలో అందుకోసం కృషి జరుగుతుందనీ చెప్పారు.

రెండో ప్రణాళిక అమలు జరగడానికి ప్రధానమైన ఆధారం ఆస్వప్రతేనని శ్రీకృష్ణమాచారి వివరించారు. "అయితే దీన్ని జాగ్రత్తగా అనుసరించవలసి వుంది. ఇది విషమం వంటిది. ఆ విషాన్ని ఎప్పుడూ చిన్నమోతాదుల్లో ఉపయోగించాలి. అప్పుడు గూడా దేశం ఆర్థికంగా అందుకు అనుగుణంగా వుందో, లేదో చూసుకునే దీన్ని అనుసరిస్తూవుండాలి" అన్నారు.

పన్నులను విధించడంలో సామాన్య జనానికి దెబ్బతగలకుండా చూడాలని చర్చ జరుగుతున్నప్పుడు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా అన్నారు. ఈ విషయాన్ని గూర్చి శ్రీ కృష్ణమాచారి తన ప్రసంగంలో కొంతిప్రస్తావించి "అంతా అట్లా చెయ్యాలనే అనుకుంటున్నాము. మా విధానం అంతా సామాన్యజనానికి బాధ కల్గనీయకుండా చూడాలనే. ఇంకా బరువు ఏదన్నావుంటే దాన్ని తొలగించడానికి గూడా ప్రయత్నం చేస్తున్నాము" అన్నారు.

శ్రీకుంజ్రూ విదేశీద్రవ్యం స్థితిని గూర్చి మాట్లాడుతూ, ఈ విషయంలో ఏర్పడుతున్న కష్టాలవల్ల కొన్ని కార్యక్రమాలను మానుకోవలసివస్తుందేమోనన్న భయాన్ని వ్యక్తంచేశారు. ఆర్థికమంత్రి తమ ప్రత్యుత్తరంలో కొన్ని కార్యక్రమాల నిర్వహణకు విదేశీద్రవ్యం అవసరమేనని, ఒక ముఖ్యమైన పథకం వున్నప్పుడు దాన్ని అమలు పరచడానికి కావలసిన విదేశీద్రవ్యాన్ని ఏవిధంగానైనా పుట్టించుకోవలసి వున్నదని, ఆధారం అంతిగా అవసరంకాని కార్యక్రమాలకు ఖర్చు పెట్టే విదేశీద్రవ్యాన్నిగూడా ముఖ్యమైన వాటికోసమే వినియోగించుకుంటూ వుండాలని చెప్పారు.

పన్నుల వసూళ్లు చేసే ఉద్యోగిని వుండాన్ని సరిగా నియమించవలసి వుంటుందని శ్రీ భూపేష్ గుప్తా మాటలతోగూడా శ్రీకృష్ణమాచారి ఏకీభవించారు.

తనవిషయమే నేను ఇప్పుడు ఆలోచిస్తున్నాను. పన్నుల ఎగవేతను అరికట్టడానికి గాను ప్రభుత్వానికి కొన్ని అధికారాలు కావలసివున్నాయి. వాటి కోసం త్వరలోనే పార్లమెంటును అర్థిస్తాను" అని చెప్పారు.

విమర్శించవచ్చు

కొత్తపన్నులను అమలుపరిచే విధానంపై శ్రీకృష్ణమాచారి ఇల్లా వివరించారు: వాటి ప్రణాళిక అమలుజరగడం ముఖ్యం. అందుకోసమే ఆ కార్యక్రమం మొండిపడేపని ఏమీ చెయ్యను. అదంతే డబ్బు ఉండగానే సరికాదు. ఆర్థికంకోసం, ప్రణాళికకోసం విని యోగపడేట్లు చూచుకోవలసివుంది. అందుకు నేను ఎంతో ఉదారంగా వ్యవహరించాలి. అందుకు నేను సిద్ధంగా వున్నాను. ఒక్క సంవత్సరం ఈ బాధ్యతం ఎట్లా పని చేస్తుందో చూస్తాను. ఈ సంవత్సరంలో పెట్టుబడిదార్లు ప్రభుత్వ చూపులనుబాహాటంగా విమర్శించవచ్చు. అట్లా విమర్శించవచ్చు అని వారికి చెప్పా.

శాంతి వత్తిడి

(1వ పేజీ 5వ కాలం తరువాయి)

లలో సహకరించాలని శ్రీ ఫాస్టర్ హోవర్ స్పష్టంగా చెప్పారట.

నిన్న మధ్యాహ్నం అమెరికాలోని సిరియా రాయబారిని హోవర్ పిలిపించి, ఇరాక్ నుంచి మధ్యధరాకు సూటి తీసికొనివోయే గొట్టాలను మరమ్మతు చేయడంలో చాలా మంచిగా వ్యవహరిస్తున్నందుకు సిరియా ప్రభుత్వానికి అధ్యక్షుడు తెలిపారు.

ఈజిప్షియనుల దాడి

సయిద్ రేవులోని బ్రిటిష్ సైనిక కేంద్రకార్యాలయంపై ఈజిప్టు సైన్యాలు శాలుసరా కెట్లను ప్రేల్చారు. ఇందువల్ల బ్రిటిష్ వారికి ఏమీ ప్రమాదం కలుగలేదు. కాని ఒక ఈజిప్షియనుమాత్రం మరణించాడు. ముసురికి గాయాలు తగిలాయి. ఈ ఉదయం ఇలా మూడు దాడులు జరిగాయి.

ఈజిప్టుకు బర్న్స్ ఆక్షేపణ

సమితి సైన్యంలోని వారిని, స్వీడన్ దళాలను ఎదుర్కొన్నందుకు ఈజిప్టు ప్రభుత్వానికి తీవ్రనిందన తెలియజేస్తున్నానని సమితి సైన్యాధికారి శ్రీ బర్న్స్ తెలిపారు.

ఈజిప్షియన్ సైన్యాల దాడివల్ల బ్రిటిష్ సైన్యం నిజంగా హింసా దర్శనలను మానుకోవలసివస్తుందని సయిద్ రేవులోని బ్రిటిష్ సైనికాధికారి బ్రాక్ నెల్ హెచ్చరించాడు.

బర్న్స్‌కు ఈజిప్టు ఫిర్యాదు

సయిద్ రేవులో బ్రిటిష్ సైన్యాలు నగరాన్ని కొల్లగొడుతున్నాయనీ, ఇంతిదరహం నగరాన్ని ఈజిప్టు అధికారులు ఆధీనం చేయలేదనీ సమితి సైనికాధికారి బర్న్స్‌పై ఈజిప్టు ప్రభుత్వం ఫిర్యాదుచేసింది.

సయిద్ రేవుపట్టణం పూర్తిగా బ్రిటిష్ ఆధిపత్యంలోనే ఉన్నందువల్ల సమితి సైన్యంపై దాడులు జరిగాయన్న విషయం ఈజిప్టుప్రభుత్వానికి తెలియదని ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

సినాయ్‌లో సమితి దళం 118 సినాయ్‌లోని యుగోస్లావ్ సైన్యాలు ఇజ్రాయల్ దళాలను సమీపించాయని యుగోస్లావ్ వార్తాసంస్థ ప్రకటించింది. సరిహద్దురేఖ వైపుగా ఇక ముందుకు వెళ్ళడానికి సమితి సైన్యాలకు అనుమతి ఈయబడ్డదని తెలపాడికొనిచిటలు ఇజ్రాయల్ సైనికాధికారి తెలిపారు. అకస్మాత్తుగా ఈసరుయానికి ఇజ్రాయల్ దళాలు సూయజ్ కు మూడు మైళ్ళలో మీటర్ల దూరంలో ఉండాలి. కాని నిన్నటివరకు 57 కిలోమీటర్ల (34 మైళ్ళు) దూరంలోనే ఉన్నాయి.

బ్రిటన్‌కు ఇరాన్ తైనాతి?

పశ్చిమాసియా రాజ్యాలకు సూచన

లండన్, డిసెంబరు 11: పశ్చిమ ఆసియా రాజ్యాలన్నీ సమావేశమై, తమ మధ్యవున్న సమస్యలను గురించి చర్చించుకోవడం తగునని ఇరాన్ రాజు సూచించాడు. అంతేకాక ఈ సూచనను తాయన చేశారు. బ్రిటన్ చేయించిందా అని ఈజిప్టు మొదలైన ప్రధానరాజ్యాలు అనుమానిస్తున్నాయి.

ఈ సూచనను ఇరాక్ వెంటనే ఆమోదించింది. ఇరాక్ ఇరాన్, ఈ రెండు బాగాదాద్ కూట రాజ్యాలు కావడం వల్ల, తక్కిన అరబ్ రాజ్యాలు, ఈ సమావేశాన్ని గూర్చి అంతిగా భావించడం లేదు.

ఇంత వరకు ఈజిప్టు ఈ సమావేశాన్ని గురించి ఎటువంటి నిర్ణయానికి రాలేదు. ఈ నిర్ణయం జరిగితే గాని, తక్కిన అరబ్ రాజ్యాల వైఖరి ఏమిటో తేలదు.

ఇజ్రేల్ వదలదా?

సమితిసేనాని ప్రయత్నం

కైరో, డిసెంబరు 15: సినాయ్ భూభాగంనుంచి ఇజ్రాయల్ సైన్యాల ఉపసంహరణం మూడు రోజుల్లోకిందట అగిపోయింది. ఈ విషయంలో ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం కోసం సమితిసేనాని మేజర్ జనరల్ బర్న్స్ తెరూపశెంకు బయలుదేరి పోతున్నారు.

డిసెంబరు 8 న సూయజ్ కాలువ దాటి సినాయ్‌లో ప్రవేశించిన సమితి బలాల గమనం అతి మందంగా సాగుతోంది. ఇప్పుడు అదిగూడా ఆగిపోయింది.

ఇజ్రాయల్ సేనలు సూయజ్ కాలువ నుంచి 75 మైళ్లు వెనక్కు పోయాయంటూ వినిపిస్తున్న వార్తలలో నిజం లేదని సమితి అధికారులు అంటున్నారు. వారి ఉపసంహరణ కొన్ని రోజుల క్రితమే ఆగిపోయినట్లు కన్పిస్తున్నదని వీరుగూడా అంటున్నారు.

సినాయ్‌నుంచి, గాజానుంచి తమ సైన్యాలను ఉపసంహరించే బదులు ఈ క్రింద షరతులకు ఈజిప్టు అంగీకరించాలని ఇజ్రాయల్ కోరుతున్నట్లు జనరల్ బర్న్స్ ఈజిప్టుకు తెలియజేశారు. (1) అరబ్ రాజ్యాలలో ఇజ్రాయిలీ సరిహద్దులకు సమితి హామీని అంగీకరించాలి. (2) సిరియా, జోర్డాన్‌లతో జోర్డాన్ నదీ నీళ్లను గురించి ఒప్పందం కుదరాలి. (3) ఇజ్రాయల్, అరబ్ రాజ్యాల మధ్యవున్న ఇతర సమస్యలను గురించి కూడా సాధారణమైన ఒప్పందం కుదరాలి.

ఈజిప్టు ఈ షరతులకు అంగీకరిస్తున్నట్లు కన్పించడం లేదు. ఇజ్రాయల్ ముందు ఈజిప్టు భూమిలోనుంచి బయటికి నడిచిన అనంతరమే ఏ సమస్యను గురించిఅయినా ఆలోచిస్తాము గాని, అందాకా ఆలోచించం అని ఈజిప్టు సమితి సేనానికి స్పష్టంగా తెలియజేసినట్లు తెలుస్తున్నది. అంతేగాక అరబ్ శరణార్థులను గురించి సమితి చేసిన తీర్మానాలనుగూడా ఇజ్రాయల్ పాలించాలని, అందాకా ఏ సమస్యను గురించి ఆలోచించం అనిగూడా చెప్పింది.

ఇక సయిద్ రేవు నుంచి ఆంగ్లో-ఫ్రెంచి దురాక్రమణదారుల ఉపసంహరణం అనుకున్నదానికంటే ఆలస్యం కావచ్చునని, ఫ్రెంచి రేవునుంచి ఫ్రెంచి సైన్యాలను తీసుకుపోవడానికి తగినన్ని నౌకలు లభించడంలేదని తెలుస్తున్నది.

ఈజిప్టులో ఆంగ్లో-ఫ్రెంచి ఇజ్రాయల్ దురాక్రమణ పాకుతూవుండగా, అది ఇంకోవిధంగా మారితే తిట్టుకోడానికి అమెరికా తనసౌకర్యబలంలో 2/3 వంతుల బలాన్ని మధ్యధరా సముద్రం రేవులకు చేర్చినట్లు అమెరికా నౌకా సేనాధిపతి అడ్మిరల్ బర్క్ నేడు న్యూలండన్‌లో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఈజిప్టు మీద దురాక్రమణను బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు, ఇజ్రాయల్ ప్రభుత్వం కలిసి చేశాయని బ్రిటిష్ కార్మిక పక్షం నాయకుడు నేడు తిరిగి ఉద్ఘోషించారు. ఇందుకు తగినంత పాత్యం వున్నదన్నారు.

భద్రతామండలి సభ్యత్వం హెచ్చింపు

ఆసియాకు యూరప్‌కు పంచాలని అమెరికాభావం

న్యూయార్క్, డిసెంబర్ 14: భద్రతామండలి సభ్యత్వ సంఖ్యను 11నుంచి 18కు పెంచితే ఆ రెండు అదనపు స్థానాలనూ ఒకటి యూరప్‌కీ మరొకటి ఆసియాకీ ఇవ్వాలని అమెరికా అభిప్రాయపడుతోంది.

సభ్యత్వం పెంచినప్పుడు శాశ్వత సభ్యులు అయిదు గురు కాక, మిగతా 8 మందినీ ఈక్రింది ప్రాంతాలనుంచి ఎన్నుకోవాలట. దక్షిణ అమెరికా 2 స్థానాలు, పశ్చిమ యూరప్‌కు 2, కామన్వెల్త్‌కు 1, తూర్పు యూరప్‌కు 1, పశ్చిమ ఆసియాకు 1, తూర్పు ఆసియాకు 1.

మండలిని ఇంకా ఇంతకంటె పెంచవలసిందని అమెరికా అభిప్రాయం.

రెడ్ క్రాస్ సమావేశం వాయిదా

జెనీవా, డిసెంబర్ 14: జనవరిలో న్యూఢిల్లీలో జరగవలసిన అంతర్జాతీయ రెడ్ క్రాస్ సమావేశాన్ని, హంగరీ ఈజిప్టులలో పని ఒత్తిడివల్ల 1957 లో కరద్వారువుకు వాయిదా వేశారు.

సిరియాకు అమెరికా ఆక్షేపణ

వాషింగ్టన్, డిసెంబరు 14: ఇరాక్ నుంచి మధ్యధరాప్రాంతానికి సూటిగా తీసుకుపోయే గొట్టాలను బాగుచేయించడం విషయంలో ఆలస్యం చేస్తున్నందుకు అమెరికా సిరియాకు అధ్యక్షేపణ తెలియజేసింది.

ఫిన్లాండ్ మాజీ అధ్యక్షుని మృతి

హెల్సింకీ, డిసెంబరు 14: ఫిన్లాండ్ మాజీ అధ్యక్షుడు శ్రీ జూహోకుస్తీహాసి కివి ఈ రోజు ఉదయం మరణించారు. ఈయన వయస్సు 86 ఏండ్లు.

బాయిడ్ ప్రతిపాదనలు బుట్టదాఖలు

ఏథెన్స్, డిసెంబరు 15: సైప్రస్ సమస్య పరిష్కారానికి బ్రిటిష్ వలస శాఖ కార్యదర్శి శ్రీ లెన్నాక్స్ బాయిడ్ సూచించిన ప్రతిపాదనలు ఆమోదయోగ్యంకావని గ్రీక్ మంత్రివర్గం తీర్మానించింది.

సైప్రస్‌పై బ్రిటిష్ గ్రీక్ చర్చలు

ఏథెన్స్, డిసెంబరు 14: సైప్రస్ భవిష్యత్తుపైనా, లార్డు రాడ్‌క్లిఫ్ తయారుచేసిన రాజ్యాంగ ప్రతిపాదనలపైనా బ్రిటిష్ వలసశాఖా మంత్రి శ్రీ లెనాక్స్‌బాయిడ్ ఇక్కడ గ్రీస్ ప్రధాన మంత్రితో చర్చలు ప్రారంభించారు.

రాడ్‌క్లిఫ్ రాజ్యాంగ ప్రతిపాదనలను బ్రిటిష్ ప్రభుత్వం టర్కీ, గ్రీస్ ప్రభుత్వాలకు నిన్నటే అందజేసింది.

పోలండ్‌లో రష్యన్ సైన్యంపై చర్చలు

వార్సా, డిసెంబరు 14: పోలండ్‌లో రష్యన్ సైన్యం ఎంతఉండాలో ఏయే వర్గాలు ఎంతెంతఉండాలో, ఐ ని ని ఎక్కడవుంచాలో, అనేవి అంశాలపై పోలండ్ ప్రభుత్వంతో చర్చించడానికి రష్యానుంచి ఒక ప్రతినిధివర్గం వార్సా వచ్చింది.

రష్యానుంచి 28 మంది పోలిష్ జాతీయులను స్వదేశం చేర్చారని వార్సా రేడియో ప్రకటించింది.

వ్యాపారానికి దెబ్బలేదు

పన్నుల పద్ధతి సంస్కరణ

న్యూఢిల్లీ, డిశంబరు 15: దేశంలో పన్నుల విధానంలో జరుగుతున్న మార్పులవల్ల వ్యాపారానికి ప్రోద్బలం, ఊతాలకు మార్గము, రెండూ వుండనే వుంటాయని, అని అట్లా వుండడానికు వీలుగానే ఈ మార్పు చేస్తున్నామని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు రాజ్యసభలో ఫైనాన్సు బిల్లులను ప్రతిపాదిస్తూ చెప్పారు.

ఇప్పుడు విధిస్తున్న కొత్త పన్నుతో దేశంలో పన్నుల పద్ధతిని సంస్కరించడం కోసం చేసిన మొదటి ఎత్తు మాత్రమేనని, ఇంకా ఇటువంటి మార్పులే జరగగలవని చెప్పారు.

లక్షలకు లక్షలు లాభాలు చేస్తున్న వారిమీద పన్నులు ఉదారంగా వేసి అదే మాదిరిగా పని చేయడం తగునా అని కమ్యూనిస్టులు ప్రశ్నిస్తే, శ్రీ కృష్ణమాచారి ఇట్లా చెప్పారు: కమ్యూనిస్టులు చెప్పినట్లు పన్నువేస్తే రెండో, రెండున్నరకోట్లో వస్తుంది. అది చాలదు. 200 కోట్లు కావాలి. అందుచేత నే పన్నుల పద్ధతి సంస్కరించడానికి పూనుకుంటున్నాను. లోపాలు లేని విధంగా దీన్ని సంతరించుకు రావాలి అనుకుంటున్నాను."

"కంపెనీల ఆదాయాలను పరిమితం చెయ్యాలని నాకు లేదు కాని వారు ఆలాభాలను కొంత జేతానికి మించి పందరాదని నా అభిప్రాయం. ప్రజలు లాభాలు చేసుకోవాలి. అయితే ఆ లాభాలను దేశం కోసం వినియోగించాలి."

అహమ్మదాబాదులో మళ్లీ అల్లర్లు

రెండు బస్సుల దగ్ధం

అహమ్మదాబాద్, డిశంబరు 15: నగరంలో మళ్ళీ కల్లోలం పొడుచుకొచ్చింది. జనసమూహం. యివాళగూడా రెవూర్ పోలీసుస్టేషన్ మీద విపరీతంగా రాళ్లు రువ్వి దాడిచేశారు. మూకలు, విద్యుద్ఘట్టి లైటు స్తంభాలను ముక్కలు ముక్కలు చేసి రెండు పురపాలక సంఘ బస్సులను దగ్ధం చేశారు. సుమారు వాలుసు వేలవరకు ఉన్న యీ జనసమూహాన్ని చెదరగొట్టటానికి పోలీసులు కాల్పులాయుధ ప్రయోగం చేశారు.

ఈ అల్లర్లలో నలుగురు పోలీసు అధికారులు తొమ్మిదిమంది పోలీసులు గాయపడ్డారు.

మహా-గుజరాత్ నినాదాలు చేస్తూ, గుంపులుగా అల్లర్లకు పాల్పడుతూ వచ్చారు.

స్త్రీ జనహిత సంస్థల ఏర్పాటు

బిల్లుకు రాజ్యసభ ఆమోదం

ఢిల్లీ, డిశంబరు 14: స్త్రీ, శిశు జనహిత సంస్థల ఏర్పాటుకు అనుమతినిచ్చేబిల్లును రాజ్యసభ ఆమోదించింది. ఈ బిల్లును కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి సీతాపరమానంద్ ప్రతిపాదించారు. ఈబిల్లు ఆమోదించడానికి పార్లమెంటుకు హక్కులేదని మరొక కాంగ్రెసు సభ్యుడు, శ్రీ పి. యస్. రాజగోపాల్ నాయుడు చెప్పిన అభ్యంతరాన్ని నిరాకరించారు.

ప్రస్తుత స్త్రీ సంక్షేమ కేంద్రాలలో ఎంతో అవినీతి ప్రబలిందని సభ్యులలో అనేకమంది ముఖ్యంగా స్త్రీలు విమర్శించారు. రామ్రీ ప్రభుత్వాలు త్వరలోనే స్త్రీ, శిశు జనహిత సంస్థలను నెలకొల్పుతాయని న్యాయ వ్యవహారాల మంత్రి శ్రీ పటాస్కర్ చెప్పారు.

ఈ అధికార బిల్లుతోపాటు మరో మూడు అధికార బిల్లులనుకూడా రాజ్యసభ ఆమోదించింది. భరిదాబాద్ కార్పొరేషన్ బిల్లు, రోడ్డు రవాణా సంస్థ సవరణ బిల్లు తూనికల, కొలతల బిల్లులను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మూడు బిల్లులను ఇది వరలోనే లోక్ సభ ఆమోదించింది.

తూనికలు, కొలతల బిల్లుకు సంబంధించిన చర్చకు సమాధానం ఇస్తూ దళారీ పద్ధతి ప్రమాణాలను ప్రవేశపెట్టడానికి బిల్లులో సూచించిన పదేండ్లను ఐదేండ్లకు తగ్గించడానికి తగు చర్యను ప్రభుత్వం తీసికొంటుందని నిత్యవాడక వస్తు పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ నిత్యానందకనుంగో తెలిపారు.

మద్రాసు విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవం

మద్రాసు, డిశంబరు 15: రాబోవు సంవత్సరం ఫిబ్రవరిలో జరిగే మద్రాసు విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవంలో పట్టాలను స్వీకరించదలచే అభ్యర్థులు తమ దరఖాస్తులను జనవరి 21 వ తేదీలోగా రిజిస్ట్రారుకు అందజేయాలి. ఆ తేదీ తరువాతి పంపేరుసుము, దరఖాస్తులు చెల్లవు. అని విశ్వవిద్యాలయాధికారుల ప్రకటన తెలుపుతోంది.

కాశ్మీర్‌నుంచి కాందిశీకులు

తగిన వసతులను పాక్ చేస్తుందట

కరాచి, డిశంబరు 14: జమ్మూ-కాశ్మీర్‌ల నుంచి వచ్చే కాందిశీకులకు తగిన వసతులను కాశ్మీరులోగా అరు పరిహద్దు జిల్లాలలో ఏర్పాటు చేసే ప్రణాళికను పాకిస్తాన్ ప్రభుత్వం ఆమోదించింది. దీనితో ఈ పథకం వివరాలు మాత్రం తెలియజేయలేదు. ఈ సమావేశానికి పాకిస్తాన్ ప్రధాని సుహ్రవర్దీ అధ్యక్షతన వహించారు. పశ్చిమ పాకిస్తాన్ పునరావాస శాఖ మంత్రి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు హాజరయ్యారు.

కాశ్మీరులోనే విడిచిపెట్టి వచ్చిన కాందిశీకుల ఆస్తులకు పరిహారం కోరే ప్రతిపాదకన్యాయాలను కూడా రూపొందించి, దీనిపై తుది నిర్ణయాన్ని కాందిశీకుల అభిప్రాయం సేకరించిన అనంతరం తీసికోవలసి కూడా నిర్ణయించారట.

ఎస్టేట్ భూముల చట్టం సవరణ

రాష్ట్రపతి ఆమోదం

ఢిల్లీ, డిసెంబరు 18: ఎస్టేట్ భూముల చట్టానికి 1956 లో ఆంధ్ర శాసనసభ ఆమోదించిన సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదించారు. ఇనాం గ్రామాలలోని శివార్లూ, ఖండ్రికలను 'ఎస్టేట్' పదం నిర్వచనంలో చేర్చడానికి వీలుగా ఎస్టేట్ భూముల చట్టాన్ని ఈ బిల్లు సవరిస్తున్నది.

బ్రిటిష్ ప్రభుత్వం మంజూరుచేసిన శాసనాలు, లేక భూయాజపరచిన ఇనాం గ్రామాలకు 1908 ఎస్టేట్ భూములచట్టం వర్తిస్తుంది. అయితే ఇనాం గ్రామాన్ని ఎస్టేట్ గా పరిగణించాలంటే మొదటి మంజూరుగాని ఆ తరువాత భూయం చేయడంగాని మొత్తం గ్రామానికి జరిగి ఉండాలని న్యాయస్థానాలు ఇటీవల న్యాయస్థానాలు తీర్పు చెప్పినయి తత్ఫలితంగా ఖండ్రికలూ, గ్రామాలలోని చాలా భాగాలలో పహా అనేక ఇనాం గ్రామాలను ఎస్టేట్లుగా పరిగణించడానికి వీలులేకపోయింది; ఎస్టేట్ భూముల చట్టం ఆ ప్రాంతాలలోని కవులు దార్లకు లభించకుండా పోయాయి.

ఈ లోపాన్ని ఇప్పుడు రాష్ట్రపతి ఆమోదించిన బిల్లు సవరిస్తున్నది. అంతేకాక ఇంతవరకూ ఇనాం భూములనుంచి కవులు దొర్లకుండేరనేనా తొలిగిస్తే ఆ భూములను వారికి ఈ బిలు ఇస్తున్నది.

కవులు తగ్గింపు చట్టం 1948 జనవరి 7 వ అమలులోకి వచ్చింది. ఇప్పుడు ఎస్టేట్ అనే పదానికి సవరించిన నిర్వచనం ఆ తేదీనుంచీ అమలులోకి వచ్చినట్టు పరిగణిస్తారు.

రాజకీయ ఐక్య సంఘటనలు

లోహియా విమర్శ

హైదరాబాదు, డిసెం 14: దేశంలో వివిధ రాజకీయ పక్షాల మధ్య ఐక్య సంఘటనలను ఏర్పాటు చేసుకోడం అనే అభిప్రాయంలో ప్రధానమైన స్వభావం వ్యామోహం కనిపిస్తున్నదని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు డాక్టరు రామమనోహర్ లోహియా విమర్శించారు.

న్యాయశాస్త్ర కళాశాల విద్యార్థుల సమావేశంలో భారతదేశంలో "ప్రజాస్వామ్యం భవితవ్యం" అనే విషయమై ప్రసంగిస్తూ డాక్టరు లోహియా ఇట్లా చెప్పారు: "దేశంలో రాజకీయాలకు సంబంధించినంతవరకూ స్పష్టమైన, ప్రత్యేక ఆదర్శాలూ, విధానాలూ ఉన్నయ్యనే ప్రాతిపదికపై రాజకీయ పక్షాలను ఏర్పాటు చేయటం అవసరం. రాజకీయ ఆదర్శాలూ, విధానాలతో నిమిత్తం లేకుండా పనీ కనీస కార్యక్రమం ప్రాతిపదిక గానే అయినా ఒడంబడికలు చేసుకు నేట్లయితే అసలు ఇన్ని రాజకీయ పక్షాలు ఎందుకూ?"

"భారతదేశంలోని ప్రతిపక్షాలు ప్రయోజనకరమైన పని అనేదేమీ చెయ్యకుండా అయిదు సంవత్సరాలకాలాన్ని వృథా చేసినవి. కమ్యూనిస్టు వాదలక్ష్యాలను ఆదరణలోకి తీసుకు వచ్చేందుకు ఋజువైన, దీర్ఘకాలిక కృషి చేసే బదులు దగ్గర దారులకోసం చిట్టి వెతుకుతున్నారు. ప్రతిపక్ష పార్టీల్ని సమైక్యమైతే ముప్పుతిప్పలు పాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇదంతా చూచుకుంటే అంతా ఎన్నికల కోసమే అనిపిస్తుంది."

"మనకు రాజకీయాలలో దగ్గరదారుల పద్ధతులను అవలంబించితే గుడ్డిగా ఒప్పందాలుచేసుకోక తప్పనిస్థితి రాకతప్పదు. జీవితంలో ఏ రంగంలోనైనా సరే దగ్గరదారుల పద్ధతులవల్ల ప్రయోజనం రాకతప్పదు. దగ్గరదారులనేవి ఎండమావులంటిది."

కాంగ్రెసు - ప్రజాసోషలిస్టుపార్టీల మధ్య ఆ తరువాత ప్రజాసోషలిస్టు - కమ్యూనిస్టుపార్టీల మధ్య "దగ్గరదారులను" ఏర్పాటు చేసుకు నేందుకు జరిగిన ప్రయత్నాలను ప్రస్తావించి డాక్టరు లోహియా ఇట్లా అన్నారు: "దేశంలో సామ్యవాద సమాజ వ్యవస్థను నెలకొల్పడానికిగాని, ప్రజాస్వామ్యానికిగాని ఇటువంటి కృషిదోహదమివ్వదు. దేశంలోని అన్ని రాజకీయపక్షాలలోనూకూడా కొంతకాలంగా ఈ క్రింది లోపాలు కనిపిస్తున్నయ్యని నా అభిప్రాయం. పర్యవసంపే గౌరవం లేకపోవడం, ఆదరణలో పెట్టలేని తీర్మానాలను ఆమోదించడం. ప్రజల నైతిక పాటవానికి చెడుపు తెచ్చే విధంగా చిల్లరపనుల్లర పద్ధతులలో ప్రభుత్వం డబ్బు ఖర్చు చేయడం. రాజకీయ పక్షాలలోని పైవర్గాలలో కార్యకలాపాలుండి-కింది వర్గాలలో అంటే అనుబంధ సంఘాలు నైతిక్యమునేది లేకుండా పడిఉండడం. కాల్పులు జరపాలని ప్రభుత్వానికి కోరిక-ఎప్పుడుపడితే అప్పుడుకాల్పు విధానాలని ప్రజల కోరిక. పిట్టన్నింటిలోకీ సత్యమంటే గౌరవం లేక పోవటమే పెద్దలోపం అనుకుంటాను."

"సాహిత్యం, నృత్యం, సంగీతం వంటి వాటి పేరున కళాకారులు, జిజ్ఞాస పరులూ, ఉపాధ్యాయులవంటి వారికి ప్రభుత్వం ప్రత్యక్షంగా ధనసహాయం ఇస్తోంది. ఇక రాజకీయ నాయకులూ, ప్రతిపక్షాలకూ సాంఘిక సంక్షేమ సంఘాలు, చేతిపనుల సంఘాలవంటి వాటిలో అవకాశాలనివ్వడం ద్వారా ప్రభుత్వం పరోక్షంగా సహాయపడుతుంది."

"భారతదేశంలోని రాజకీయ పక్షాలలో ఉన్నతి వర్గాలలో మాత్రమే కార్యకలాపాలు కనిపిస్తయి; వీటికి మూలంలేదు. పనిసంగతి ఎట్లా ఉన్నా కాంగ్రెసుకు వ్యవస్థగా మూలం ఉన్నది. రాజకీయ పక్షాలలోని పైవర్గాలలో హడావుడిగా పనిచేయడం అనేది దేశంలో చాలా ఎక్కువగా కనిపిస్తుంది."

ఉద్యోగుల తగ్గింపు పథకం

ఆర్థికశాఖలో పొదుపు చర్య

ఢిల్లీ, డిశంబరు 15: ఆర్థికశాఖలో పొదుపు చర్యగా ఉద్యోగుల తగ్గింపుకు ఒక పథకాన్ని రూపొందించామని రాజ్యసభలో ఆర్థిక శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించారు.

ఆర్థికశాఖలోని ఉపకార్యదర్శులను తగ్గించడం గురించి మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు. "ఈ శాఖకు కేటాయించిన ఉపకార్యదర్శులు 42 మందిలోను ఐదుస్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగానే భర్తీచేయమని నాకు సూచించారు. ఈ ఖాళీలను పూర్తి చేయవద్దని చెప్పాను. అనంతరం మరొక విధంగా గురించి తగ్గించగలిగాం. అందువల్ల ఇప్పటికు 82 మంది ఉపకార్యదర్శులు ఉన్నారు. మరో విషయం ఏమంటే 90 రోజులలోను 60, లేదా 70 గంటలు పనిచేసే మరొక ఇద్దరు ఉద్యోగులను కూడా చూశాను."

"నా శాఖను కట్టుదిట్టంగాను సమర్థంగాను రూపొందించుకొనడానికి శక్తి ఉన్నంతవరకూ ప్రయత్నిస్తున్నాను. కొన్ని ప్రత్యేక ప్రాజక్టులను నియమించే సంఘాలతో నిమిత్తం లేకుండా, ఆర్థికశాఖ స్వయంగా కట్టుదిట్టమైన ఆడిట్ విధానాలను అమలు చేసే పద్ధతులను పరిశీలిస్తోంది. ఉన్న పనులనుబట్టి ఉద్యోగుల సంఖ్యను ఈ శాఖ ఏర్పాటు చేసికోగలదు."

నౌకాదళంలో స్వయంసమృద్ధి

న్యూఢిల్లీ, డిశంబరు 15: భారతదేశం, సాధ్యమైనంత త్వరలో, తనకు అవసరమైన నౌకలు, తదితర సాధనసంపత్తిని ఉత్పత్తిచేసుకోవాలని భారత నౌకాదళ అధికారి వైస్ అడ్మిరల్ కార్లిల్ చెప్పారు.

మైకాపరిశ్రమలో మార్పులు

ఎగుమతులు వృద్ధికావాలి

కలకత్తా, డిశంబర్ 15: "అంతర్జాతీయ న్యాయవాదరంగంలో క్లిష్టతర పోటీ అంతకంతకు అధికం అవుతున్నాయి. మైకా ముఖ్యంగా విలువగల పదార్థం కావటంవల్ల, యీ పరిక్రమలో ముందు ముందు చాలా మార్పులు సంభవిస్తాయటంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు" అని వ్యాపారశాఖా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ చెప్పారు.

మైకా ఎగుమతి అభివృద్ధి సమితికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ కర్మార్కర్ యీ విధంగా అన్నారు.

"మైకా ఎగుమతిదారులు కృత్రిమగా చేతులు ముడుచుకొని కూర్చు నేందుకు జూత్తిగా అవకాశంలేదు. ఇప్పుడున్న వ్యాపారాన్ని అయినప్పటికీ వీలయ్యేదిగా కాపాడుకోవలసిన పరిస్థితి తటస్థించింది.

"విద్యుద్ఘట్టి రంగాలలో ముఖ్యంగా అణుశక్తి విషయంలో కొత్తకొత్త పరిణామాలు సంభవిస్తున్నాయి. మైకా ఉపయోగించటంవల్ల, యీ మార్పులు యింకా తీవ్రంకాగల సూచనలు గోచరిస్తున్నాయి. కాబట్టి కీలక స్థానంలో ఉన్నయీ మైకాకు, ప్రత్యామ్నాయ పదార్థాలు బయలుదేరే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నాను.

"మన ప్రవర్తన, కార్యకలాపాలు చిత్తగించగా ఉంటే తప్ప యీమార్పుల ప్రభావం అమోఘంగా ఉంటుదనడంలో సందేహం లేదు. ఈ సమితి తన కార్యావరణ మూలంగా యీ పరిక్రమను పటిష్టంచేసే పక్షంలో విద్యుద్ఘట్టి రంగంలో రానున్న పరిణామాలు మనకు సత్ఫలితాలనే ఒసగుతాయి. ప్రత్యామ్నాయ పదార్థాలకేసదగూడా అటే ఉండకపోతుంది. అలా కాకుండా వానికొరకు పనులు చేయటం, లాంటి నుష్టర్యలకూలంగా ధరలు అసత్యమైతే,

యిది
* మన్నికగా
* ఆకర్షణవంతముగా
* పొదుపుగా నుండును.

Rita Mechanical Works.
LUDHIANA.

పబ్లిక్ నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు
విద్యుచ్ఛక్తిశాఖ

గుడివాడ ఎలక్ట్రికల్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్, గుడివాడ ఎలక్ట్రికల్ శాఖను స్వాధీనపరచుకొనుట—

[illegible] ఇంట్లో విద్యుచ్ఛక్తి [illegible] కలుపుటకు తెలియపరచుట. పెండ్లు, 3.1.[illegible] నిర్వహించబడుచున్న ఎలక్ట్రికల్ [illegible] ఆంధ్ర ఎలక్ట్రికల్ కంపెనీస్ (అస్వీకరణ) చట్టం క్రింద నోటిఫికేషన్, 8-8-1956 ఆంధ్ర గెజెట్టులో ప్రచురింపబడిన జి. ఓ. ఎమ్. ఎస్. నెం. 2180 ఆంధ్ర ప్రభుత్వము వారి ప్రకటన ప్రకారము, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ వారిచే 17-12-56 తేదీ నుండి తీసుకొనబడునని తెలియపరచడమైనది.

17-12-56 నుండి ఈ విద్యుచ్ఛక్తి సరఫరా విజయవాడ, సూపరింటెండింగ్ యింజనీరువారి అధీనము క్రింద ఉండును.

విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరములన్నియు జూనియర్ యింజనీరు, అస్వీకరణ, గుడివాడవారి పేర వ్రాయవలెను.

విద్యుచ్ఛక్తి సరఫరా చేసినందుకు అగు చార్జీలు తిక్కివ బాకీలు అన్నియు గుడివాడ ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు అధీనబద్ధ అనుమతిపొందిన కార్యనిర్వాహక ఇంజనీరు వద్దగాని బిల్ కలెక్టరు వద్దగాని చెల్లింపవలెను.

(సం) టి. నారాయణరావు,
సూపరింటెండింగ్ యింజనీర్.
అపరేషన్, విజయవాడ.

CONCESSION SALE
At less than half price
Only for a month
Each watch gtd. 5 years
ALARM TIME PIECE
German Alarm 24/-12/-
Superior " 34/-14/-
Pocket watch 20/-12/-

5 Jewels Rolled Gold 30/- 16/-
15 Jewels Rolled Gold 52/- 30/-

5 Jewels Rolled Gold 50/- 25/-
15 Jewels Rolled Gold 72/- 35/-

15 Jewels Waterproof 80/- 35/-
15 Jewels Non " 70/- 32/-
5 Jewels Rolled Gold 40/- 18/-
FREE INDIA WATCH Co.
POST BAG No. 6724. CALCUTTA-7

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty St. Madras-1, Editor S. Sambhu Prasad.

కుష్టువారికి వసతి గృహం

విశాఖలో ఏర్పాటు

విశాఖపట్టణం, డిసెంబరు 9: ప్రేమ సమాజం నిర్మించిన కుష్టు రోగాల వసతి గృహానికి శ్రీ పి. వి. జి. రాజు నేడు ప్రారంభించేశారు. ఈ భవనానికి రు. 20 వేలు ఖర్చయింది. దీనిని శ్రీమతి వైరిదర్ల చంద్రమణి పట్టమహిషి దానం చేశారు. శ్రీ అప్పల గోపాలకృష్ణమూర్తి, ఎ. నాగరాజు సోదరులు, నాభీ సోదరులు. బూల్ చంద్ వారి కుమారులు, పి. జె. అప్పల నరసయ్య వారి కుమారులు, ఎ. సేతు మాధవన్, టి. సత్యనారాయణరాజు, బి. సన్యాసయ్య, దాసు చిట్టివరహాలు, శ్రీమతి చెన్నపోలమ్మ మొదలగు దాతల సహకారంతో భవనాన్ని పునర్నిర్మించారు. అన్ని సౌకర్యాలు అమర్చారు. ప్రస్తుతం 45 మంది రోగులు ఇందులో వున్నారు. వీరిలో 25 మంది పోషణకు శ్రీ పి. వి. జి. రాజు, రు. 6 వేలు మంజూరు చేశారు.

శ్రీ రాజుకు శ్రీ కె. యస్. దత్తు స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ రాజు సమాధానమిస్తూ కుష్టువ్యాధి నివారణకై జరిగే కృషికి ప్రజలు సహకరించాలని కోరారు. శ్రీ కె. యస్. భూషణదాసు ప్రసంగించారు. శ్రీ డి. సన్యాసి వందన సమర్పించారు.

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

కర్నూలు, డిసెం. 13: 1957 ఏప్రిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్వహించే సాంకేతిక పరీక్షలకు దరఖాస్తులు పరీక్షరుసుము ఫిబ్రవరి 1 వ తేదీలోగా పంపవలసి ఉన్నదని, ఫిబ్రవరి 16 వ తేదివరకు ఒరిజినాలు జరిమానాతో పరీక్ష రుసుము చెల్లించవచ్చునని సాంకేతిక పరీక్షలశాఖ కమిషనరు కార్యాలయం ప్రకటించింది. ఫిబ్రవరి 16 వ తేది తరవాతి చేరేదరఖాస్తులు అంగీకరించడం జరుగదు.

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలకు ఈ క్రిందివిధంగా అనుసరించి రుసుము చెల్లించవలసి ఉంటుంది: లోవర్ గ్రేడ్-8 రూపాయలు. హయ్యర్ గ్రేడ్-15 రూపాయలు, ఇంగ్లీషు షార్ హాండెలో హయ్యర్ స్పీడ్ టెస్టులకు 150 మాటలకు 16 రూపాయల, 180 మాటలకు 18, 200 మాటలకు 20.

ప్రధానోపాధ్యాయుల పరీక్షలు

ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయినులకు 1957 జనవరిలో జరిగే అర్హత్వం పరీక్షలకు దరఖాస్తులు సంపూర్ణంగా దానికి ఇచ్చిన గడువు ఈ నెల 31 తేది వరకు పొడిగించడ మైనదని కమిషనరు ప్రకటించారు.

అస్పత్రిలో చికిత్సా పరికరాలు

కడపజిల్లా క్షయనిరోధ సంఘం వినతి

కడప, డిసెంబరు 13: జిల్లా క్షయ వ్యాధి నిరోధకసంఘం శ్రీ సయీద్ అహమ్మద్ అధ్యక్షతన సమావేశమై జిల్లా ప్రధాన ఆస్పత్రిలో హృదయ వాహోలవ్యాధికి సంబంధించిన చికిత్సకుల ఒక "ఫ్లిరోస్కోప్" కొనుగోలు చేయడానికి క్షయ నిరోధకముద్రల అమ్మకం ద్వారా వచ్చిన సొమ్ములో యీ జిల్లా వాటాను విడుదల చేయవలసిందిగా రాష్ట్రసంఘం కార్యదర్శిని కోరుతూ తీర్మానించారు. సుమారు 10 వేల బిల్లును అమ్మకం నిమిత్తం తీసుకోవాలన్న సూచనను చర్చించి నిరాకరించారు.

బస్సు ప్రమాదం

కడప - చెన్నూరు రోడ్డుపై గతి రాత్రి ఒక ప్రయాణీకుల బస్సు ప్రమాదవశాత్తు చింతచెట్టుకు బలంగా గుద్దుకున్నది. చెట్టు ప్రక్కలో పడి కూలిపోయింది. 7 గురు ప్రయాణీకులు గాయపడ్డారు. ఒకని స్థితి తీవ్రంగా వున్నది గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు. దర్యాప్తుసాగుతోంది.

బండి ప్రమాదంలో ఒకస్త్రీకి తీవ్రగాయం

భీమవరం, డిసెంబరు 12: రెండు ఎడ్లబండి ఒకటి ప్రమాదవశాత్తు కాళ్ళ మీదనుంచి పోయినందువల్ల ఒక అనాథ స్త్రీకి తీవ్రమైన గాయాలు తగిలాయి.

నిన్న సాయంత్రం ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ శాస్త్రి కి స్త్రీ చేసి ఆమె కాలును ఒకటి తీసివేయవలసి వచ్చింది.

లారీప్రమాదంలో యువకుని మృతి

తిరుపతి, డిసెంబరు 13: పైకిలు తొక్కుతూ ప్రమాదవశాత్తు లారీకి క్రిందికి తీవ్రంగా గాయపడిన సి. వెంకటముని అనే 24 సంవత్సరాల యువకుడు గతిరాత్రి ఆస్పత్రిలో మరణించాడు. పోలీసు దర్యాప్తు సాగుతోంది.

నిజాం కళాశాలలో జరిగిన ఆంధ్ర సంస్కృతి ఉత్సవాలలో; విద్యార్థి శ్రీ కె. కాశయ్య, నటుడు శ్రీ జగ్గయ్య, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ భగవంతం, ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, విద్యార్థి శ్రీ రఘురామరావు.

హైదరాబాదు సమస్య

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెం 14: హోసూరు తాలూకాలోని ఆంధ్ర ప్రాంతాలను ఆంధ్ర ప్రదేశ్ లో చేర్పించే విషయమై ప్రభుత్వం కాయశక్తులా ప్రయత్నించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి హోసూరు తాలూకా ఆంధ్రుల తరపున శ్రీయుతులు జి. మునిరెడ్డి కె. ఎస్. కోదండ రామయ్య, టి. మునుస్వామి రెడ్డి గారలు ఇవాళ విజ్ఞప్తి చేశారు.

విజ్ఞప్తిలో ఇట్లా ఉన్నది: "వేపపల్లి ఫోర్కాను హోసూరులో కలిపితే ఆంధ్ర ప్రాంతానికి పేరే నడవ ఇవ్వవలసరంలేదు. హోసూరులో 1921 లో నూటికి 64 మంది ఉన్న ఆంధ్రుల సంఖ్య తమిళుల ప్రాబల్యం కారణంగా క్రమంగా తగ్గిపోయింది. సాంస్కృతికంగా చూచినా ఇతర విధాల చూచినా హోసూరు ఆంధ్రులు ఆంధ్ర ప్రదేశ్ లో ఉండవలసినవారే. హోసూరును ఒక జిల్లా కేంద్రంగా ఆంధ్ర ప్రభుత్వం రూపొందించదలిస్తే చాలామంది ఆంధ్రోత్తరులు కూడా ఆంధ్ర ప్రదేశ్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారు." ఈ వ్యవహారాన్ని పూనుగా తీసుకొని ఆలోచిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాదు ప్రాంతీయ ప్రయోగ మండలి

హైదరాబాదు, డిసెంబరు 18:— హైదరాబాదు ప్రాంతీయ ప్రయోగశాలలో పనిచేసే పెద్ద ఉద్యోగ బృందపు వేతనాలను, జీతాలను నిర్ణయించడానికై ఏర్పాటయిన సంఘంలో ఈ క్రింది రాష్ట్రేతర సభ్యులు కలరు: 1. శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన డైరెక్టర్ జనరల్, 2. శాస్త్రీయ, శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలి అర్థకపలహాదారు, 3. శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలి కార్యదర్శి, 4. కలకత్తాలోని యూనివర్సిటీ కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన డా॥ బి. సి. గుహ, 5. రసాయన శాఖ విజ్ఞానశాస్త్ర పలహాదారు డాక్టర్ డి. ఎస్. కొఠారీ, 6. డాక్టర్ ఇంగ్ ఇ. వేంకట్రాయర్.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం

హైదరాబాదు, డిసెంబరు 18:— నవంబరు నెలలో రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ సభ్యుల సంఖ్య 450 వారికి 1509 పుస్తకాలు ఇచ్చారు. ఈ నెలలో 22,500 మంది పాఠకులు గ్రంథాలయానికి వచ్చివారు. వారికి 15,388 పుస్తకాలు ఇచ్చారు. బాలల విభాగానికి 1512 మంది పాఠకులు వచ్చివారు. వారికి మొత్తం 1860 పుస్తకాలు ఇచ్చారు.

హైదరాబాదు, డిసెంబర్ 14: మరణ సుంకాల శాఖ డెప్యూటీ కంట్రోలరు శ్రీ పి. మాధవరావు ఈ నెల 20 న ఇక్కడికి వస్తారు. ఆరోజు జనవరి ఇక్కడి నుంచి విజయవాడ వెళ్లి 24 న ఇక్కడికి తిరిగి వచ్చి 26 న బొంబాయికి వెళ్తారు.

తెలంగాణలో శాసనసభ ఎన్నికలు

వరంగల్లు, డిసెంబరు 13: రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో వరంగల్లుజిల్లా ములుగు తాలూకా నియోజక వర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేయడానికి శ్రీ ఇ. మధుసూదనరావును ఎన్నుకొనవలసినదిగా కేంద్ర కాంగ్రెసు ఎన్నిక సంఘాన్ని, ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నిక సంఘాన్ని కోరుతూ వివిధ సంఘాలు తీర్మానించినవి. వాటిలో పేరుకపడిన జాతుల సంఘము, వరంగల్లు జిల్లా ఆదిమవాసి సేవా సంఘము, జిల్లా పట్టుపరివారి సంఘము, జిల్లా హిందీ ప్రచారక సంఘము, వాటర్ వర్క్సు సంఘము, గీత సహకార సంఘము, హరిజన సేవా సంఘము ఉన్నవి. (స్వ. వి.)

కల్లుఖాలీ దగ్ధం: ఆరుగురి అరెస్టు

వరంగల్లు, డిసెంబర్ 9: వరంగల్లు కోటలో కల్లుఖాలీ తరుల పెట్టెలందుకూ, సీసాలు పగులకొట్టినందుకూ అనుమానంపై ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేశారు.

చిన్న ఉద్యోగులకు ఇళ్ళు

నిర్మించవలసిందిగా విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 15: తక్కువ ఆదాయం వచ్చేవారి గృహనిర్మాణ పథకం ప్రకారం విశాఖపట్టణంలోని మధ్యతరగతి ఉద్యోగులూ, పారిశ్రామిక కార్మికులకూ నివాస గృహాలను కట్టించవలసిన అవసరం వివరించుతూ కార్మిక శాఖ మంత్రి శ్రీ బలూరి బసవరాజుకు విశాఖ పట్టణంలోని కేంద్ర ప్రభుత్వ పనివారి సంఘ కార్యదర్శి శ్రీ బి. రంగారావు ఒక విజ్ఞప్తిని పంపించారు.

విజ్ఞప్తిలో ఇట్లా ఉన్నది: "రాష్ట్రంలోని పారిశ్రామిక కార్మికులలో నూటికి ఎనభైమందికి చదవడమూ, వ్రాయడమూ రాదు. తమిళవాడు పారిశ్రామిక కార్మికులతో పోల్చితే వీరు చాలా వెనుకపడినవారు. ప్రజలకు వివిధ విషయాలు తెలియ చెప్పేందుకు మదరాసు రాష్ట్రంలో రేడియోలు దక్కాగా కృషి చేస్తున్నాయి. 1949 నవంబరు నుంచీ మదరాసు రాష్ట్రంలో పారిశ్రామిక కార్మికులతోపాటు తమిళంలో కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నారు. ఆదివారం తప్ప రోజూ మధ్యాహ్నం పన్నెండు, పన్నెండున్నర మధ్య ఆకాశవాణి ఈ కార్యక్రమాలను రాష్ట్రంలో ప్రసారం చేస్తుంది. తెలుగులో కార్మికులలో ఇటువంటి ప్రచారం చేసేందుకు ఇంతవరకూ ఏర్పాటేమీ జరుగకపోవడం దురదృష్టం. నిరక్షరాస్యులైన కార్మికులు తమ భాగ్యాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమాలు సహాయపడుతవి. ఈ వ్యవహారాన్ని పరిశీలించి విజయవాడ, హైదరాబాదు ఆకాశవాణి కేంద్రాలనుంచి తెలుగులో ఇటువంటి కార్యక్రమాలను ప్రసారమయ్యే ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతున్నాను."

"జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. విశాఖపట్టణంలో తగినన్ని ఇళ్ళులేవు. నివాస గృహాలు దొరుకక మధ్యతరగతి ఉద్యోగులలో నూటికి డాదాపు యాభై అరవైమంది, పారిశ్రామిక కార్మికులూ చాలా అవస్థపడుతున్నారు. తక్కువ ఆదాయంవచ్చేవారి నివాసగృహాల నిర్మాణ పథకం ప్రకారం విశాఖపట్టణంలో ప్రభుత్వం ఇళ్ళను కట్టించడం అవసరం."

"పరిపాలనా నిర్వహణ సక్రమంగా, ప్రశాంతంగా, త్వరగా జరిగేట్టు చేయడంతోపాటు ఉద్యోగసాధక కేంద్రాలన్నింటికీ సలహాసంఘాలను ఏర్పాటుచేసి, కార్మికుల ప్రతినిధులకు కూడా ఆ సంఘాలలో ప్రాతినిధ్యంఇవ్వాలి."

క్రైస్తవులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 14: దేశంలోని ఇతర వర్గాలతోపాటు క్రైస్తవులకు కూడా సమాన హక్కులూ సౌకర్యాలూ ఉన్నయ్యని మంత్రులకు ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మండలి చేసిన సన్మాన సభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇట్లా చెప్పారు: "ఆర్థిక విద్యావైద్య సౌకర్యాల అభివృద్ధికి క్రైస్తవమతి ప్రచారకులు చాలా కృషి చేశారు. ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటున్నది మత సమస్యకాదు-ఆర్థికాభ్యున్నతి సమస్య. కనుక కులం, మతం వంటి వివక్షతలతో నిమిత్తం లేకుండా ఆర్థికాభ్యున్నతికి మార్గం కనిపెట్టి అవిరళకృషి చెయ్యాలి."

"నియోగి సంఘం నిఘార్సులు సంగతి అటువంటి ఉద్దేశాలున్న వారికే అనిఘార్సులు వర్తిస్తయి కాని క్రైస్తవులందరికీ కాదు హిందువులు-ముస్లిమ్‌ల వంటి ఇతరుల సంగతికూడా అంతే. ప్రజలలో ఒకరం అనుకుని దేశాభ్యున్నతికి కాయకకులు కృషి చేయవలసింది గా మీరందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను."

హైదరాబాదు, డిసెంబర్ 14: పూర్వ హైదరాబాదు ప్రభుత్వ అమ్మకం పన్ను చట్టం (1950 లో అమలులోకి వచ్చిన) ప్రకారం అమ్మకం పన్ను శాఖ కమిషనరుగా పనిచేసే అధికారాన్ని రెవెన్యూ బోర్డుకు గవర్నరు ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ లో కలిసిన హైదరాబాదు ప్రాంతంలో 1.11.56 నుంచి అమ్మకం పన్ను శాఖ కమిషనరుగా రెవెన్యూ బోర్డు వ్యవహరిస్తుంది.

ఇందుకూరుపేటలో గ్రామీణ బ్యాంకు

నెల్లూరుజిల్లాలో తిమ్మారెడ్డి పర్యటన

నెల్లూరు, డిసెంబరు 12: ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈరోజు సాయంకాలం ఇందుకూరుపేటలో గ్రామీణ సహకార బ్యాంకుకు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ తిమ్మారెడ్డి ఈరోజున గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఇక్కడికి వచ్చి సాయంకాలం ఇక్కడినుంచి ఇందుకూరుపేటకు వెళ్లారు.

ఇందుకూరుపేటలో గ్రామీణ సహకార బ్యాంకు ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర సహకార సంస్థల రిజిస్ట్రారు శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించారు. తాలూకా సహకార గ్రామీణ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఎ. బాలకృష్ణారెడ్డి వ్యవసాయశాఖా మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

గ్రామీణ బ్యాంకులకు పెట్టుబడిగా ప్రజలు కొంత ధనం ఇస్తే, వాటికి రిజర్వుబ్యాంకు ఋణాలు ఇస్తుందని, వాటివల్ల రైతులకు ఉపకారం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు చెప్పారు.

వ్యవసాయ పరికరాలు, ఎరువులు, రైతులకు అవసరమైన ఇతర వస్తువులు సహకార సంస్థలద్వారా రైతులకు అందజేయడం మంచిదని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. పెద్ద నీటిపారుదల ప్రణాళికలు అమలుపరచడంకన్నా చెరువుల మరమ్మతులవంటి చిన్న చిన్న ప్రణాళికలవల్ల రైతులకు ఎక్కువ ప్రయోజనం ఉన్నదని ఆయన అన్నారు. అడవులలో నుంచి రైతులకు కావలసిన పచ్చి ఎరువు తెచ్చుకొనడానికి వ్యక్తులకు కాక పంచాయతీలకు అనుమతులు ఇవ్వడం మేలని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు. (స్వ. వి.)

పాల్వంచ తాలూకా కేంద్ర కార్యాలయం

కొత్తగూడెం, డిసెంబర్ 14: పాల్వంచ తాలూకా కేంద్ర కార్యాలయం కొత్తగూడెమునకు మార్చుచేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినది. (స్వ. వి.)

నిడదవోలు పంచాయతీ

నిడదవోలు, డిసెంబర్ 12: శ్రీమతి చామర్తి వెంకటరమణ పంచాయతీ సభ్యురాలుగా ఎన్నికయ్యారు.

శ్రీమతి వెంకటరమణ పేరు శ్రీ రాంపల్లి రామారావు సూచించారు. ఈ మెకు 7 వోట్లు ఈమెతో పోటీచేసిన శ్రీమతి కొంపల్లి సుబ్బులకు 6 ఓట్లు వచ్చాయి

అజంజాహీమిల్లు కార్మికసంఘం

వరంగల్లు, డిసెంబరు 13: అజంజాహీ మిల్లు కార్మిక సంఘానికి కార్యదర్శులుగా శ్రీయుతులు టి. ఎల్. నరసింహారావు, యం. వీరాస్వామి, కోశాధిపతిగా శ్రీ కె. యస్. ప్రకాశ్‌లను ఎన్నుకున్నారు.

రాష్ట్రంలో వ్యాధులు

హైదరాబాదు, డిసెంబరు 13:— శ్రీకాకుళంజిల్లా టెక్కలి తాలూకాలో ఇద్దరికి కలరాసోకగా ఒకరు మరణించారట.

పశ్చిమ గోదావరి, నరసాపురం, తాడేపల్లిగూడెం తాలూకాలలో 22 మందికి కలరాసోకగా 5 గురు మరణించారని తెలిసింది. కర్నూలు జిల్లా కర్నూలు తాలూకాలో 9 మందికి కలరా సోకగా ఇద్దరు మరణించారు. కర్నూలు, పంద్యాల, ఆళ్ళగడ్డ తాలూకాలలో 21 మందికి మశూచిసోకగా 4 గురు మరణించారు.

కడపజిల్లా కమలాపురం సబ్ తాలూకాలో ఒకరికి మశూచి సోకింది కమలాపురం సబ్ తాలూకాలోనూ, రాజంపేట తాలూకాలోను కలరా ఉన్నది.

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకాలోపొంగు,వెంకటగిరి తాలూకాలో మశూచి ఉన్నయ్యి. ఇద్దరికి ఇవి సోకినవి. రాపూరు తాలూకాలో మలేరియా జ్వరాలు వున్నవి. వ్యాధుల నివారణకు కట్టుదిట్టాలు జరుగుతున్నవి.

భారతం చదవాలి

విద్యార్థులకు శతావధాని సుబ్బన్న సూతవు

హిందూపురం, డిసెం 11: హిందూపురం పురపాలకోన్నతి పాఠశాల ఆంధ్ర సారస్వతి సభ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు వాస్తవ్యులు, శతావధాని శ్రీ వి. వి. సుబ్బన్న శతఘంటా కవితా ప్రపర్యంతం శేషారు విద్యార్థులు భారతం విధిగా చదవాలనీ, అదే పాండిత్యం కలగజేస్తుందనీ సూతవు చెప్పారు.

శ్రీ కరికారెడ్డి భీమరావు సభకు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. సీతాపతిరావు స్వాగతం చెప్పారు.

శ్రీపంచాంగంహనుమంతాచార్యులు శతావధానిని శ్రీ రెడ్డి భీమరావును సభికులకు పరిచయం చేశారు. సభాధ్యక్షుడు బహు ఉద్గ్రంథాలు రచించివారనీ ఈ మధ్యనే సంస్కృతంనుంచి జ్ఞానవాశిష్ఠాన్ని అనువదించారనీ వీరి పెక్కు రచనలు అముద్రితాలుగానే వుండిపోయినవని చెప్పారు.

విజ్ఞాన సమితి అధ్యక్షుడు శ్రీ కట్టా లక్ష్మీనారాయణ శ్రేష్ఠి శతావధానికి సన్మానపత్రం సమర్పించి కవులను సత్కరించారు.

శ్రీ సుబ్బన్నకు శ్రీ పంచాంగం హనుమంతాచార్యులు, శ్రీ మలుగూరు టి. గురుమూర్తి, శ్రీ కె. బి. నాగరాజశర్మ, శ్రీమా. వెంకటరామశాస్త్రి, శ్రీ సంజీవాచార్యులు, శ్రీ కలూరు అహోబలరావు మున్నగు అనేక విద్వాంసులు సమస్యలిచ్చారు.

శ్రీయుతులు గురుమూర్తి, బాపా ఆది లక్ష్మీనారాయణ భాగవతులు, కలూరు అహోబలరావు శతావధాని విద్యాశాకల్యాన్ని ప్రశంసించారు.

శ్రీ దుర్భాక రాజశేఖర శతావధాని సభకు సందేశ పద్య రత్నాలను పంపారు.

శ్రీ కె. బి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

విజయనగరం కళాశాల

ప్రధానాధ్యాపక పదవి

విజయనగరం, డిసెంబరు 18: గత ఎనిమిది సంవత్సరాలుగా మహారాజా కళాశాల ప్రధానాధ్యాపకులుగా ఉన్న డాక్టర్ వి. ఎల్. నారాయణ తమ పదవికి రాజీనామా ఇచ్చారు. విజయనగరం రాజా శ్రీ పి. విజయరామ గజపతిరాజు నేటి ఉదయం కళాశాల ధ్యాపకులను సమావేశపరచి డా॥ నారాయణ రాజీనామా అంగీకరించినట్లు, కాబోయే ప్రధానాధ్యాపకులుగా శ్రీ వసంతరావు వెంకటరావును నియమించినట్లు ప్రకటించారు.

అధ్యాపకుల సమావేశంలో ప్రసంగిస్తూ, కళాశాల నిర్వహణకు సంబంధించిన విషయాలు నగరంలో కొంతి అలజడి కలిగించడం తాను గమనించానని, కళాశాల నిర్వహణగురించి ఇటీవల శ్రద్ధ తీసుకొనకుండా ఉండడం తానుచేసిన పొరపాటుఅని శ్రీ రాజా అన్నారు.

ఇటీవల కళాశాల ఆర్థికపరిస్థితి పరిశీలించడానికి శ్రీ రాజా ఒక సంఘాన్ని నియమించారు. విజయనగరం దివాన్ శ్రీ చిర్రావూరి లక్ష్మీనారాయణ గారు అధ్యక్షులుగా ఉన్నారు.

ఈ సంఘం నియామకంపట్ల అసమ్మతి వెల్లడిచేస్తూ డా॥ నారాయణ తమ పదవికి రాజీనామా ఇవ్వడం జరిగినది. (స్వ. వి.)

కాశేశ్వరరావుకు విందు

విజయవాడ, డిసెంబరు 14: విజయవాడ ఆకాశవాణి రిక్రియేషన్ క్లబ్ వారు గతి సాయంకాలం ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గౌరవార్థం రేడియో కేంద్ర కార్యాలయంలో విందుచేశారు. రేడియో కేంద్రం అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ జి. పి. ఎస్. నాయర్ అధ్యక్షత వహించారు.

శతక కర్త మాధవమూర్తి

తిరుపతిలో సన్మానం

తిరుపతి, డిసెంబరు 11: సరస్వతీ విహార సభ సమావేశం మొన్న శ్రీ యం కంకరలాల్ అధ్యక్షతన శ్రీ జి. మాధవమూర్తి రచించిన శ్రీ వెంకటేశ శతకం ప్రచురణకానికి ఆవిష్కరణ జరిగింది. శతక కర్తకు "కుమారకవితిలక" బిరుదు నిచ్చారు. శ్రీ వీరాస్వామి నాయుడు పట్టుశాలువనిచ్చి సత్కరించారు.

అధ్యక్షుడు మాట్లాడుతూ భక్తిరస ప్రధానమైన ఇటువంటి రచనలు చాలా అవసరమన్నారు. శ్రీరాయప్రోలు ప్రసంగిస్తూ యువకవుల కుండవలసిన లక్షణాలు వివరించారు. ఆర్షమతము వాక్రుచియించి రచించే కవుల కావ్యాలు శాశ్వతంగా నిలవగలవని, భావనాశక్తి ఉన్నతపదంలో వుండాలని చెప్పారు.

శ్రీ కంఠింపాటి ప్రభృతులు ప్రసంగించిన తరువాత శ్రీ చెర్లోలు కర్మ వందన మర్పించారు.

బర్మాప్రధానిగా నుండరు

కలకత్తా, డిసెంబరు 15: బర్మా నూతన ప్రధాని ఉను, తిరిగి ప్రధాని పదవిని స్వీకరిస్తారని యిటీవల ప్రకటితమైన వార్తలు నిరాధారమని ఖండిస్తూ వీరొక ప్రకటన చేశారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

గుంటూరులో బెంచికోసం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 14: కర్నూలులో పర్మనెంటుగా పర్మనెంటు జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 11 మంది సభ్యులు ఇటీవల భారతప్రభుత్వ హోంశాఖ మంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ సమక్షంలో, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చెంచి గుంటూరులో ఏర్పాటు చేయమని కోరుతూ ఒకనివేదిక సమర్పించారు. వారిలో ఆచార్య ఎన్ జి రంగా, శ్రీ బి. రామకృష్ణారెడ్డి గారలు ఉన్నారు. వారితోపాటు శ్రీ ఎస్. సుబ్బయ్య చౌదరి కూడా హోంమంత్రితో ఈ సందర్భంలో సంభాషణలు జరిపారు.

పండితపంత్ పార్లమెంటు సభ్యుల విజ్ఞాపనను పరిశీలించగలమని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణకు ఉన్న కేసులలో సుమారు 78 వంతులు పర్మనెంటు జిల్లాలకు చెందినవి కావడము, వ్యాజ్యాలు వేసినవారికి దగ్గరలో హైకోర్టు ఉండడం, వారికి చాలా ఉపకారం చేసినట్లు కావడము గుంటూరులో చెంచి నెలకొల్పడాన్ని సమర్థిస్తున్నవి. ఈ విధి నివేదికలో పేర్కొన్నారు.

"మీ చర్మమును సాటిన్ అంత మృదువుగా దిల్‌బహార్ టాయిలట్ సబ్బుతో ఉంచుకోండి"
అని చెబుతున్నది-
"వైజయంతిమాల"
భరతనాట్య ఆదర్శమూర్తి



దాని సుకుమార మైన సునుసు మీ చర్మాన్ని అందంగా పరిపుష్టి పర్చి, ఆహ్లాదకర మైన సువాసనను సమకూరుస్తుంది. ముఖవర్చస్సుకూ, స్నానానికి శ్రేష్ఠమైనది.

ANGLO INDIAN DRUG & CHEMICAL CO. BOMBAY 2

ఆంధ్రరాష్ట్రమునకు సోల్ ఏజెంట్లు:
మెసర్సు. విజయ ఏజెన్సీస్, పోస్టు బాక్సు నెం. 109, విజయవాడ-1.

ఈ పేరు మీకు గ్యారంటీ-
అమ్‌జల్ రేడియో

అంటే సంపూర్ణ సంతృప్తి

న్యూ హెడర్ బి-67/ఎసి, 6 వార్పులు, 7 బ్యాండ్‌లు, 8" హైడ్రస్ పి. ఎమ్. స్ప